




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 253 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 20 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 253 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 20 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- సీఎస్, డీజీపీలకు పవన్ కల్యాణ్ లేఖ
- తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్న పవన్
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరుల ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- దేశ భద్రత, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐఎస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు.

ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. కాబట్టి తీర ప్రాంత నిఘా, తీర ప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం అని ఆ లేఖలో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో రాష్ట్రంలోని అక్రమ వలసదారులు, ఉగ్రవాద సానుభూతిపరులపై ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసరించి మరింత లోతుగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలో రాష్ట్రంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరం అని.. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. స్లీపర్

వివరాలు 2లో..

### వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా...

## పోలీసులకు కోర్టు కీలక ఆదేశాలు

- నకిలీ పట్టాల పంపిణీ కేసు
- వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ ను విచారించిన నూజివీడు కోర్టు
- కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు

వివరాలు 2లో..



## ఆకస్మిక వర్షాల వల్లే బెంగళూరులో ఇబ్బందులు!

- బెంగళూరును ముంచెత్తిన ఊహించని భారీ వర్షం
- గత 24 గంటల్లో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- పలు ప్రాంతాలు జలమయం, అధికారులకు సీఎం సిద్ధరామయ్య ఆదేశాలు
- బుధవారం నగరంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

వివరాలు 2లో..





### విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా...

## హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం

- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్

పెన్ పవర్ డెస్క్: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం.

ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం

వివరాలు 2లో..

## వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

- గాజాలో దాడులు మరింత తీవ్రతరం చేసిన ఇజ్రాయెల్
- తాజా దాడుల్లో 103 మంది పాలస్తీనియన్ల మృతి
- ఖాన్‌యూనిస్‌ను ఖాళీ చేయాలని ప్రజలకు ఇజ్రాయెల్ సైన్యం ఆదేశం



గాజా భూభాగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. హమాస్‌తో జరుగుతున్న యుద్ధం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో గాజాలో దాడులను మరింత ఉద్ధృతం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. దౌత్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని,

వివరాలు 2లో..

## ఏం చేస్తున్నారు మీరు?... కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలపై స్వామీజీల ఫైర్

- కాళేశ్వరంలో బ్రహ్మకుమారీల ప్రచార కార్యక్రమంపై తీవ్ర వివాదం
- హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధుల నుంచి తీవ్ర వ్యతిరేకత
- సనాతన ధర్మాన్ని వక్రీకరిస్తున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కొన్ని ప్రచార చిత్రాలను చించివేసి నిరసన వ్యక్తం చేసిన కొందరు
- తక్షణమే కార్యక్రమాలు ఆపాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిక
- హిందూ దేవుళ్ల చిత్రాలతో పాటు ఏసుక్రీస్తు చిత్రం ప్రదర్శించడంపై మండిపాటు



వివరాలు 2లో..

## 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం... భారత్ ఏమైనా ధర్మసత్రమా?

### శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- 140 కోట్ల జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన

వివరాలు 2లో..




పెన్ పవర్ డెస్క్: "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారత దేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు,"

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలె

- ఫొటోలకే పరిమితమైతే ఎట్ల ఇస్తరు?
- సోషల్ జస్టిస్ ప్రకారమే పోస్టులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలె
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

వివరాలు 2లో..



### ఏపీలో రెండ్రోజులు భారీ వర్షాలే...

## ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- రానున్న రెండ్రోజులు రాయలసీమలో భారీ వర్షాలు
- గంటకు 50-60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు, పిడుగులు
- పలు జిల్లాల్లో కుండపోత వానలకు అవకాశం
- హోర్డింగ్‌లు, పాత గోడల దగ్గర ఉండొద్దని సూచన
- ఉష్ణోగ్రతలు 38°C-40°C మధ్య ఉండే ఛాన్స్
- కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు



ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలో రానున్న రెండు రోజుల పాటు పలుచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు

వివరాలు 2లో..

## కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదు



వివరాలు 2లో..

- భారత్-పాక్ కాల్పుల విరమణపై విదేశాంగ కార్యదర్శి కీలక ప్రకటన
- ఒప్పందంలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసిన విక్రమ్ మిస్రీ
- ట్రంప్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత ప్రభుత్వం
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వైమానిక స్థావరాలపై భారత్ ధాటియైన దాడులు
- పాక్ నుంచి ఎలాంటి అణు సంకేతాలు లేవని వెల్లడి
- పహల్గాం దాడికి ప్రతీకారంగానే ఆపరేషన్ సిందూర్

## పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు కోల్పోయామో చెప్పండి

- ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్ కు సమాచారం అందించారన్న రాహుల్
- దీని వల్ల మన వైమానికి దళం ఎన్ని విమానాలో కోల్పోయిందో చెప్పాలని డిమాండ్
- రెండు రోజుల పోస్టుకు కొనసాగింపుగా తాజా ట్వీట్



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ,

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# కవిత కోపానికి అసలు కారణమదేనటగా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తనకు పార్టీలో ప్రాధాన్యత దక్కడం లేదని బాధపడుతున్నారని తెలిసింది. దీంతో పాటు తనను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన బీజేపీతో బీఆర్ఎస్ సయోధ్యతగా నడుస్తుండటం కూడా కవిత కోపానికి కారణమని తెలిసింది. కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కొన్ని నెలల పాటు తీహార్ జైలులో ఉండి వచ్చారు. బెయిల్ రావడం కూడా గగనమయింది. ఆరోగ్యం కూడా జైల్లో ఉన్న సమయంలో ఇబ్బందులు పెట్టింది. తనను అక్రమ కేసులో బీజేపీ నేతలు కావాలని ఇరికించారన్న కవిత లో అభిప్రాయం బలంగా ఉంది. తాను చేయని నేరానికి శిక్ష అనుభవించడమే కాకుండా జైల్లో ఉండటంతో పాటు తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్న బీజేపీని తాను క్షమించేది లేదని చెబుతున్నారు.

**మెతక వైఖరిని సహించలేక...**

బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కవిత ఇదే శపథాన్ని చేశారు. తాను బీజేపీ అంతం అయ్యే వరకూ పోరాడతానని నాడు జైలు బయట తన అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజకీయాల ప్రయోజనాల కోసమే తనను జైలు పాలు చేసిందని, తన కుటుంబానికి కొన్ని నెలలపాటు దూరం చేసిందన్న ఆగ్రహం కమలం పార్టీపై కవితకు బాగా ఉంది. తనకు కాంగ్రెస్ కంటే ప్రధాన శత్రువు బీజేపీనే ఆమె చూస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కవిత సన్నిహితుల వద్ద కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారట. అలాంటి బీజేపీ పట్ల బీఆర్ఎస్ పార్టీ మెతక వైఖరిని అవలంబించడాన్ని కవిత సహించలేకపోతున్నారు.

**బీజేపీని పన్నెత్తు మాట అనకుండా...**

ఇటీవల పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ జరిగినప్పుడు తన తండ్రి కేసీఆర్ కూడా కాంగ్రెస్ పై ఒంటికాలు మీద లేచారు కానీ బీజేపీపై విమర్శలకు పెద్దగా వెళ్లలేదు. ఈ అసంతృప్తి ఆమెలో అడుగడుగునా కనిపిస్తుందని చెబుతున్నారు. తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, హరీశ్ రావు కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తుతున్నారని, బీజేపీని పన్నెత్తు మాట అనకపోవడం తనను బాధిస్తుందని ఆమె చెబుతున్నారట. అందుకే ఇటీవల సామాజిక తెలంగాణ నినాదాన్ని ఎత్తుకున్నారని అంటున్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఏమనుకున్నా తాను బీజేపీపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, బీజేపీకి బీసీల ఓటు బ్యాంకు దూరం చేసే లక్ష్యంతోనే కవిత ఆ రకమైన వ్యాఖ్యలు చేశారంటున్నారు. మరి కవిత కోపాన్ని పసిగట్టిన కారు పార్టీ అగ్రనేతలు ఇప్పటికైనా బీజేపీ ని కూడా శత్రువుగా చూస్తారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. ౦

## వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

గాజాలో ఆకలి చావులను నివారించాల్సిన అవసరం ఉందని కూడా తాము గుర్తించామని నెతన్యాహు తెలిపారు. "మా పోరాటం చాలా తీవ్రంగా సాగుతోంది. మేము పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. విజయం సాధించాలంటే, మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరనే విధంగా వ్యవహరించాలి" అని నెతన్యాహు టెలిగ్రామ్ వేదికగా పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు హమాస్ అంగీకరించకపోవడం వల్లే దాడులను తీవ్రతరం చేశామని నెతన్యాహు గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే. శనివారం అర్ధరాత్రి సమయంలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న నివాసాలు, శిబిరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26 మంది మరణించారని, మొత్తం మృతుల సంఖ్య 103కు చేరిందని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇదిలా ఉండగా, గాజాలోని రెండో అతిపెద్ద నగరమైన ఖాన్‌యూనిస్‌తో పాటు సమీప ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని స్థానిక ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం ఆదేశించింది. ఈ ప్రాంతాలను ప్రమాదకరమైన పోరాట క్షేత్రాలుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది.

## ఆకస్మిక వర్షాల వల్లే బెంగళూరులో ఇబ్బందులు!

**పెన్ పవర్ డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బెంగళూరు నగరంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై స్పందించారు. నగరంలో నెలకొన్న సమస్యలకు ప్రధాన కారణం ఆకస్మికంగా కురిసిన వానలేనని అభిప్రాయపడ్డారు.

బెంగళూరు నగరంలో కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షం కారణంగా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ) అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత 24 గంటల్లో నగరంలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, దీనివల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. వర్షాల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రులతో కలిసి పర్యటించాలని తొలుత భావించినప్పటికీ, ఆ కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేసుకున్నట్లు సిద్ధరామయ్య వెల్లడించారు.

"ఎల్లుండి నగరంలో పర్యటిస్తాను. ఈరోజు వెళితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి. సూర్యాస్తమయం తర్వాత పరిస్థితిని సరిగా అంచనా వేయలేను. బాధితులతో మాట్లాడటం కూడా కష్టమవుతుంది" అని ఆయన వివరించారు. మురుగు నీటి కాలువల ఆక్రమణలు, కాలువల లోతు తక్కువగా ఉండటం, పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలపై తాను బీబీఎంపీ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నానని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బెంగళూరులో మొత్తం 859.90 కిలోమీటర్ల మేర మురుగునీటి కాలువలు ఉన్నాయని, ఇప్పటివరకు 491 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్స్ నిర్మించామని తెలిపారు. మరో 195 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోందని, 173 కిలోమీటర్ల కాలువల ఆధునికీకరణకు ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నామని, ఆ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని సిద్ధరామయ్య వివరించారు. ఈ పనులన్నీ పూర్తయితే వరద ముంపు సమస్యను నివారించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో 210 లోతట్టు ప్రాంతాలను గుర్తించి, వాటిని సమస్యాత్మకమైనవిగా, అత్యంత సమస్యాత్మకమైనవిగా వర్గీకరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వీటిలో 166 ప్రాంతాల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన 44 ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. "ఈ 44 సమస్యాత్మక ప్రాంతాల్లో పనులు పూర్తయితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రస్తుతం వీటిలో 24 చోట్ల పనులు జరుగుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆక్రమణదారులు ఎవరైనా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని సిద్ధరామయ్య స్పష్టం చేశారు.

## పాకిస్థాన్ తో యుద్ధంలో ఎన్ని విమానాలు కోల్పోయామో చెప్పండి

- మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్‌కు ముందస్తు సమాచారం ఇచ్చారన్న ఆరోపణలపై ఆయనను నిలదీశారు. ఈ వ్యవహారంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని రాహుల్ గట్టిగా ప్రశ్నించారు.

ఆపరేషన్ సిందూర్ దాడి ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌కు సమాచారం చేరవేయడం నేరమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంలో జైశంకర్ మౌనం వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం

మాత్రమే కాదని, అది విపత్కర పరిణామం అని రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. "మరోసారి అడుగుతున్నాను, పాకిస్థాన్‌కు ముందే సమాచారం తెలియడం వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం?" అని జైశంకర్‌ను సూటిగా ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం చేసిన పోస్టుకు కొనసాగింపుగా ఈ తాజా ట్వీట్ చేశారు.

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- మొదటి పేజీ తరువాయి

సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పవన్ తన లేఖలో తెలిపారు.

తన లేఖలో రోహింగ్యాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుంటూరుతోపాటు ఇతర జిల్లాల్లోనూ రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయనే సమాచారం వస్తోందని.. ఇది ఆందోళనకర పరిణామం అని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సూచనలు చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ మొదలైన గుర్తింపు పత్రాలు కలిగి ఉన్నారా? లేదా? అనుమానిత వ్యక్తులు ప్రభుత్వ శాఖల నుంచి ఐడీ కార్డులు, ధ్రువపత్రాలు పొంది ఉంటే వాటిని ఎలా పొందారు? వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు? స్థానికంగా వారికి ఎవరు సౌకర్యాలు కల్పిస్తున్నారు? వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థల గుర్తింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంతాంశంగా పరిగణించి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

కొన్నేళ్ళ కిందట గుంటూరు, గతేడాది రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ. దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకుందని... ఈ విషయాన్నీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన పోలీసులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దేశ భద్రత, రక్షణ అనేవి ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని చెబుతూ... రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి రాష్ట్రం సహకారం తోడవుతుందన్నారు.

**గతంలోనూ ప్రస్తావించిన పవన్ కళ్యాణ్**

కానాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్ళిన సందర్భంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులతో మాట్లాడుతూ తీర ప్రాంతంలో నిఘా వ్యవస్థ సక్రమంగా లేని పక్షంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ వెంటనే సానుకూలంగా స్పందించింది. అందుకు అనుగుణంగా కేంద్ర నిఘా వర్గాలు తక్షణమే చర్యలకు ఉపక్రమించాయి.

# 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం... భారత్ ఏమైనా ధర్మసత్రమా?

- మొదటి పేజీ తరువాయి

అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (%ఖుూాూా%) కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది.

తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా... హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది.

ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా... పోలీసులకు కోర్టు కీలక ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కొన్ని కేసుల్లో బెయిల్ వచ్చినప్పటికీ జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది. తాజాగా నకిలీ పట్టాల పంపిణీ కేసులో వంశీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై నూజివీడు కోర్టు ఈరోజు విచారణ జరిపింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

వల్లభనేని వంశీ ప్రస్తుతం విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసు, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన కేసు, అక్రమ మైనింగ్ కేసు, నకిలీ పట్టాల కేసు తదితర పలు కేసులు ఉన్నాయి. పలు కేసుల్లో ఆయనకు బెయిల్/ముందస్తు బెయిల్ లభించింది. మిగిలిన కేసుల్లో బెయిల్ వస్తే కానీ ఆయన జైలు నుంచి విడుదల కాలేరు.

# కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదు

- మొదటి పేజీ తరువాయి

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పూర్తిగా ద్వైపాక్షికమని, ట్రంప్ వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. ఈ నిర్ణయం పూర్తిగా ద్వైపాక్షికమని, ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన విదేశీ వ్యవహారాల పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత వైమానిక దళం తీవ్రంగా దాడులు చేసిందని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, కాల్పుల విరమణకు సహకరించిందని చేసిన వ్యాఖ్యలపై కమిటీలోని కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. "ట్రంప్ కనీసం ఏడుసార్లు, కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం చేశానని బహిరంగంగా చెప్పారు. దీనిపై భారత్ ఎందుకు మౌనంగా ఉంది?" అని ఓ సభ్యుడు ప్రశ్నించగా, "ట్రంప్ పదేపదే ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి భారత్ ఎందుకు అనుమతించింది, ప్రత్యేకించి ఆయన కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తున్నప్పుడు?" అని మరో సభ్యుడు నిలదీశారు.

ఈ ఆరోపణలను విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఖండించారు. భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందం కేవలం ద్వైపాక్షిక నిర్ణయమని, ఇందులో మూడో దేశం ప్రమేయం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. "కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా పాత్ర అస్సలు లేదు" అని మిస్రీ కమిటీకి తెలిపారు. "డొనాల్డ్ ట్రంప్ తెరపైకి రావడానికి మా అనుమతి తీసుకోలేదు. ఆయన అలా రావాలని కోరుకున్నారు, అందుకే వచ్చారు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

**పాక్ నుంచి 'అణు' సంకేతాలు లేవు**

భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణ సంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉందని, ఇస్లామాబాద్ నుంచి ఎలాంటి అణు హెచ్చరికలు గానీ, సంకేతాలు గానీ రాలేదని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓలు) మే 10న అన్ని సైనిక చర్యలను నిలిపివేయడానికి ఒక అవగాహనకు వచ్చారని ఆయన గుర్తుచేశారు. పాకిస్థాన్ చైనా నిర్మిత సైనిక సామగ్రిని ఉపయోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేయగా, "వారు ఏమి ఉపయోగించారన్నది ముఖ్యం కాదు... మనం వారి వైమానిక స్థావరాలను గట్టిగా దెబ్బతీశామన్నదే ముఖ్యం" అని విక్రమ్ మిస్రీ సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఘర్షణల సమయంలో ఎన్ని భారత విమానాలు దెబ్బతిన్నాయనే ప్రశ్నకు, జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా సమాచారం ఇవ్వలేనని ఆయన సున్నితంగా తిరస్కరించారు.

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చేసిన ఓ ప్రకటనపై అడిగిన ప్రశ్నలకు మిస్రీ స్పందిస్తూ, మంత్రి మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని సభ్యులను కోరారు. 'ఆపరేషన్ సిందూర్' మొదటి దశ తర్వాత, పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే దాడులు చేశామని పాక్ కు భారత్ తెలియజేసిందని జైశంకర్ చెప్పినట్లు మిస్రీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అధ్యక్షతన జరిగిన ఈ పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, కాంగ్రెస్ నేతలు రాజీవ్ శుక్లా, దీపేందర్ హుడా, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, అరుణ్ గోవిల్ తదితరులు పాల్గొన్నారు. పహల్గాం దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, అణ్వస్త్ర దేశాలైన భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలె

కోల్ బెల్ట్/చెన్నూరు: కాంగ్రెస్‌పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పదవులు వస్తాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్?వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ అబ్జర్వర్లు జంగా రాఘవరెడ్డి, రాంభూపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా పట్టణ, మండల అధ్యక్షుల ఎంపిక కోసం ఇవాళ దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడారు.. ఫొటోలకే పరిమితమైతే అలాంటి నాయకులకు కాంగ్రెస్? పార్టీలో పదవులు ఇవ్వడం కష్టమన్నారు. గత బీఆర్ఎస్? హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు, లీడర్లపై తప్పుడు పోలీసులు కేసులు పెట్టిందన్నారు. ' రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతా. వారంలో రెండు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారిస్తున్న. సోషల్ మీడియాలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చెన్నూరు నియోజకవర్గంలో భూదందా, బియ్యం దందా, ఇసుక దందా వంటివి లేకుండా చేశా.. ఎన్ని ఒత్తిళ్లు చేసిన ఈ దందాలు లేకుండా బంద్ చేయించా. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో సోషల్ జస్టిస్ దృష్టిలో పెట్టుకొని టీపీసీసీ నిబంధన మేరకు కమిటీలను ఎంపిక చేస్తారు. ' అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్? వెంకటస్వామి అన్నారు. టీపీసీసీ అబ్జర్వర్లు జంగా రాఘవరెడ్డి, రాంభూపాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, లీడర్లను అధిష్టానం అండగా ఉంటుందన్నారు. వారికే సంస్థాగత ఎన్నికల కమిటీల్లో ప్రయారిటీ ఇస్తుందని చెప్పారు.

# ఏం చేస్తున్నారు మీరు?... కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలపై స్వామీజీల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం తీవ్ర వివాదాస్పదంగా మారింది. హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, కొందరు స్వామీజీలు ఈ కార్యక్రమ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారీలు సనాతన హైందవ ధర్మానికి విరుద్ధంగా బోధనలు చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. హిందూ దేవుళ్ల చిత్రాలను ఉపయోగించుకుంటూ, తమదైన సిద్ధాంతాలను ప్రచారం చేయడంపై ధార్మిక సంఘాల ప్రతినిధులు మండిపడ్డారు. ముఖ్యంగా శివలింగం, శ్రీమన్నారాయణుడి చిత్రాలతో పాటు ఏసుక్రీస్తు చిత్రాన్ని కూడా ప్రదర్శించడం వారి ఆగ్రహానికి కారణమైంది. "భగవంతుడు ఇప్పుడే పుట్టాడని, 5000 సంవత్సరాల తర్వాత ఈ సృష్టి అంతా ఉండదని చెబుతున్న పిచ్చి మాటలతో సమాజంలో గందరగోళం సృష్టిస్తున్నారు" అని వారు విమర్శించారు. వేద ప్రమాణం లేని ఇలాంటి బోధనల వల్ల హిందూ సమాజంలో అయోమయం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలపై బ్రహ్మకుమారీలకు చెందిన ఒక ప్రతినిధి (ఆమె తనను తాను డాక్టర్‌గా పరిచయం చేసుకున్నారు) స్పందించే ప్రయత్నం చేశారు. తాము 'పాజిటివ్ హెల్త్ ఎగ్జిబిషన్' తో పాటు వ్యసన విముక్తి వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు ఈ వివరణతో ఏకీభవించలేదు. "డబ్బులు వసూలు చేసుకోవడంపై మాకు అభ్యంతరం లేదు. కానీ హిందూ ధర్మాన్ని, దేవుళ్లను అడ్డం పెట్టుకుని, ప్రజల విశ్వాసాలను దెబ్బతీసేలా, వారిని తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తే మాత్రం సహించబోము" అని వారు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన కొందరు వ్యక్తులు బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన కొన్ని ప్రచార చిత్రాలను, ఫ్లెక్సీలను చించివేశారు. "మీరు వెంటనే ఈ ప్రచార బోర్డులను తొలగించాలి. సనాతన ధర్మానికి విరుద్ధమైన మీ సిద్ధాంతాలను ఇక్కడ ప్రచారం చేయవద్దు. మా దేవుళ్ల చిత్రాలను మీ ప్రచారానికి వాడుకోవద్దు" అని వారు డిమాండ్ చేశారు. తమ హెచ్చరికలను బేఖాతరు చేసి, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. తమ వాళ్లు అక్కడే ఉండి పరిస్థితిని గమనిస్తారని, మళ్లీ తేడా వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## ఏపీలో రెండ్రోజులు భారీ వర్షాలే... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని ఆయన సూచించారు.

రానున్న రెండు రోజుల్లో రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయని, ఈ సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని కూర్మనాథ్ పేర్కొన్నారు. ముఖ్యంగా రేపు (మే 20) తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అనేక చోట్ల భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని వివరించారు. ఇదే సమయంలో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఉభయ గోదావరి జిల్లాలు, కోనసీమ, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ, హోర్డింగ్‌ల కింద, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాల దగ్గర నిలబడవద్దని హెచ్చరించారు. వర్షాలతో పాటు రాష్ట్రంలో కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు కూడా 38 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని కూర్మనాథ్ వెల్లడించారు. వాతావరణ మార్పులను గమనిస్తూ, ప్రభుత్వ సూచనలను పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆక్రమణలు తొలగించకపోతే
# చర్యలు తప్పవు
## మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి







**పొదిలి, పెన్ పవర్, మే 19**

పట్టణంలో అక్రమంగా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వారు

వెంటనే ఆక్రమణలను తొలగించాలని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి హెచ్చరించారు సోమవారం నాడు ఆయన పట్టణంలోని దర్శి రోడ్డు, ఒంగోలు, మార్కాపురం రోడ్ల ప్రాంతాలను పరిశీలించారు అలాగే రోడ్ల ప్రక్కన కొందరు ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తుండటాన్ని కమిషనర్ నారాయణరెడ్డి గుర్తించారు రోడ్ల పక్కన గల మార్జిన్ లను ఆక్రమించుకోవడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు అందువల్ల వెంటనే ఆక్రమణ ల దారులు మూడు రోజుల్లోగా స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని సూచించారు అలాకాకుంటే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ నారాయణరెడ్డి హెచ్చరించారు అలాగే రోడ్లను ఆక్రమించుకొని వ్యాపార బోర్డులు ఏర్పాటు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు అటువంటివారు వెంటనే బోర్డులను తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ నారాయణరెడ్డి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

# పనిచేయని బోర్లు
# నీటికి కట కటలాడుతున్న ప్రజలు
## ఒకరి మీదా ఒకరు చెప్పుకుంటున్న సర్పంచ్, కార్యదర్శి





**గిద్దలూరు పెన్ పవర్ మే 19**

రాచర్ల మండలం లోని చిన్నగానిపల్లె పంచాయితీలో సుమారు ఏడు బోర్లు ఉన్నాయి కానీ ఏ ఒక్కబోరు పనిచేయక పోవటం ప్రజలు నీటి కోసం కట కటలాడుతున్నారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శి కి తెలిపిన ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఏ ఈ. తమ గ్రామాన్ని సందర్శించి తమ నీటి కష్టాలను తీర్చే సమయం కుడాలేనట్లుందని ప్రజలు ఎద్దేవాచేశారు. ఉండగా ప్రస్తుతం ఇప్పుడు ఏ బోరు పని ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లకు మరమ్మతులు చేసి నీటి కష్టాలు తీర్చాలని ఆగ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కార్యకర్తలే టిడిపికి అండ

### సమాజమే దేవాలయం...
### ప్రజలే దేవుళ్ళు టిడిపి నినాదం
### దేశానికి సంక్షేమ
### ఆద్యుడు అన్న ఎన్టీఆర్
### దేశానికి అభివృద్ధి
### ఆద్యుడు చంద్రబాబు
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, మే 19**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అండ కార్యకర్తలు ఏ స్థాయిలో ఉన్న వారిని విస్మరించేది లేదని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పట్టణంలోని తిరుమల కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

తెలుగుదేశం పార్టీలో వివిధ కారణాలతో చనిపోయిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు.ఇటీవల పెహల్గాం ఉగ్రవాదులు దాడులలో చనిపోయిన వారికి, పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమరవీరులైన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భవించి 43 ఏళ్లు అయిందని, అందులో 23 సంవత్సరాలు అధికారంలో ఉన్నామంటే దాని వెనుక కార్యకర్తల కృషి మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు.కందుకూరు నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అదేవిధంగా 2029 సంవత్సరం లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు తో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని, కార్యకర్తల కోసం ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షల పెంచిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని తెలిపారు.

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారం లోకి వచ్చి తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీకి చూపించామన్నారు.

43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసామని ఎన్నో సంక్షోభాలు చూసామని ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండా దించకుండా పార్టీకి కాపు కాసింది పార్టీ కార్యకర్తలని ఎమ్మెల్యే తెలిపారు.

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అని అన్నారు. అదే దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపించింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అయితే తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.ముందుగా కందుకూరు నియోజకవర్గం లోని 7 ప్రధాన సమస్యలతో తీర్మానాలను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదించిన తీర్మానాలను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించి ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, రాచగర్ల సుబ్బారావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి,ఉన్నం వీరాస్వామి , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, గొట్టిపాటి హరికృష్ణ, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మండల మహిళా అధ్యక్షురాలు మన్నం శైలజ, మహిళా నాయకులు అల్లం సుమతి, బత్తిన ఆదెమ్మ మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# ఏడవకమ్మ మేమున్నాం, దైర్యంగా వుండు

ముస్లీమ్ యూత్ సొసైటీ అధ్యక్షులు భరోసా



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 19**

అసలే నిరుపేద కుటుంబం ఆపై ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ సంతానం నిత్యం కూలి పనులు చేసుకుంటేనే నాలుగు ముద్దలు ఇంటిల్లీ పాది తినే పరిస్థితి. కుటుంబాన్ని పోషించే యజమాని లివర్ వ్యాధితో మరణించడంతో ఆ కుటుంబం బ్రతుకుజీవుడా అంటూ ఆపన్న హస్తం కోసం రిక్త హస్తాలతో రోదిస్తున్న తరుణం లో ముస్లీమ్ యూత్ సొసైటీ ఆ కుటుంబానికి భరోసా కల్పించింది.వివరాల మేరకు మండలం లోని అమానుగుడిపాడు గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చిందిన మందా లాభ గత కొన్ని రోజులుగా లివర్ వ్యాధితో బాధపడుతూ మరణించడంతో ఆకుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. దింతో మానవతా దృక్పథం తో చలించిన ముస్లీమ్ యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తన వంతుగా ఐదు వేల రూపాయలు సహాయం అందించి ధాత్రత్వం చాటుకున్నారు. నిరుపేద దళిత కుటుంబంలో అర్ధకాలితో అలమటిస్తున్న నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, స్వచ్చందా సంస్థలు,గ్రామస్తులు ముందుకు రావాలని,ప్రభుత్వం

కూడా ఆ నిరుపేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన గిద్దలూరుమండల వీఆర్వోలు



**గిద్దలూరు పెన్ పవర్ మే 19**

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అందరు తహశీల్దారులకు గ్రామ రెవెన్యూ అధికారులు వినతి పత్రాలు సమర్పించడమైనది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ఎమ్ ఎస్ నెంబర్ -4 లో గ్రామసచివాలయాలు మరియు వార్డు సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలో గ్రామ రెవెన్యూ అధికారులకు పని భారం పెరగడంతో మానసిక ఆందోళన తీవ్ర ఒత్తిడితో ఉన్నందున గ్రామరెవెన్యూఅధికారులకు త్వరగా పరిష్కారం చూపాలని గ్రామ సచివాలయం నుంచి తప్పించి 2019కి పూర్వం ఉన్న రెవిన్యూ క్లస్టర్ విధానంలో గ్రామ రెవెన్యూ అధికారులను మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో విధులు నిర్వహించేవిధంగాచర్యలుతీసుకోవాలని కోరుతూ సోమవారం గిద్దలూరు తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య జిల్లా ఉపాధ్యక్షులు అరిగెలవెంకట్రామయ్య గిద్దలూరు మండల విఆర్వోలు అచ్చయ్య నాగేంద్ర కొండయ్య,స్వర్ణ దేవి, రామయ్య,మీనిగ ఆంజనేయులు, వెంకటేశ్వర్లు ఎస్ కె కాసిం వల్లి,మోహన్ రమణ, రామలింగయ్య, మండలంలోని విఆర్వోలు అందరూ పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయ సాధనకు పాటుపడాలి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 19**

కార్మికులు, కస్టజీవుల సంక్షేమ కోసం పనిచేసిన సుందరయ్య ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం సుందరయ్య వర్ధంతి సభ జరిగింది. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, బి జె రత్నం, డోల తిరుపతయ్య, ఏసుదాసు, నారయ్య, నారాయణ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# చలో... మహానాడు!

## కందుల పిలుపుతో అశేషంగా తరలి వెళ్లిన దేశం నాయకులు









**పొదిలి, పెన్ పవర్, మే 19**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన మార్కాపురం పట్టణంలో సోమవారం నాడు జరుగుతున్న మినీ మహానాడు కు పొదిలి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఎంతో అట్టహాసంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం జరిగేందుకు పొదిలి నుండి తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, పొదిలి ఏఎంసి అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాజీ సర్పంచ్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, మండల తెలుగుదేశం అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, పట్టణ తెలుగు దేశం అధ్యక్షులు ముల్లా కుద్దూస్, ఎస్ షాహిద్, షేక్ యాసిన్, షేక్ మస్తాన్, ఎండి గౌస్ బాషా, షేక్ అల్లా బకాష్, షేక్ మెహరున్నీసా, ఎస్ షహనాజ్ బేగం తదితరులు మహానాడుకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## పాలకులు ఓటు బ్యాంకును పెంచుకోవడానికి తహ తహలాడుతున్నారు

ఉద్యోగులను తేలిక భావంగా చుతున్నారు -ఒక్క డి.ఏ లేదు , పి ఆర్సీకి లేదు

రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ రావడం లేదు

కనీసం ఉద్యోగుల సమస్యల గూర్చి పట్టించుకునే నాధుడే లేదు

ప్రభుత్వ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలు చేరవేసి అమలుచేసే ఉద్యోగుల పట్ల చులకన

ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన ఉద్యోగుల సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి

విశ్రాంత ఉద్యోగుల సంఘం

**గిద్దలూరు పెన్ పవర్ మే 19**



పాలకులు తమ ఓటు బ్యాంకు ను పెంపొందించుకోవడానికి గత పది సంవత్సరాలుగా ప్రజలకు అనవసరమైన పథకాల పేరిట లక్షల కోట్లు అప్పులు చేసి ఓటు బ్యాంకు పొందుతున్నారే తప్ప సమాజంలో ఒక భాగంగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన ఉద్యోగస్తుల పట్ల తేలిక అయిన భావం ఉంద ని గిద్దలూరు విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల, సంఘం అధ్యక్షులు గోటికె రవీంద్రనాధ రెడ్డి ఆరోపించారు. నూతన కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా కూడా 13 లక్షల మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కార్మికులు , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులైన నాయకులతో కనీసం ఒకసారి కూర్చొని మీ సమస్యలు ఏంటి పెండింగ్లో ఏ సమస్యలు ఉన్నాయి ఏవి సాధ్యాసాధ్యాలు అనే మాట కూడా లేకుండా చులకన భావముతో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లలో ఓపిక నశించిందని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గత పది నెలలుగా గ్రాట్యుటీ రావడం లేదని, ఉద్యోగం చేసినంత కాలం భవిష్యత్తు అవసరాల కోసం తమ జీవితంలో దాచుకున్న సాధారణ భవిష్యనిధి రావడం లేదన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ఆర్జిత సెలవులు అర్ధ జీతం సెలవులు రావడం లేదని పేర్కొన్నారు. మూడు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని 11వ పిఆర్సి కమిటీ వేయలేదని, అరియర్స్ లేవన్నారు, 2023 జూలై నుండి అమలు కావలసిన పన్నెండవ పి.ఆర్.సి గురించి ఊసే లేదని, ఆనవాయితిగా ఇస్తున్న మద్యంతర భృతి , ఇలా అనేక సమస్యలు నేటి కి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తమ సమస్యలు త్వరితగతిన పరిస్కారం దొరుకుతుందని ఏడాదిగా ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉన్నారని అయినా నిరాశ తప్ప ఏమీ మిగల్లేదని ఉద్యోగులు , పెన్షనర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని పేర్కొంటూ ఇదంతా గమనిస్తూనే ఉన్నారని కాలచక్రం ఎప్పుడు ఒకేలాగా ఉండదని, ప్రభుత్వం ఆదేశాలని పాలకులు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వాటిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలని విజయవంతం చేసే ఉద్యోగులకు కూడా కుటుంబం ఉంటుందని ప్రభుత్వం గమనించాలన్నారు . వారు కూడా ఓటర్లే పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు ఆరు నెలలకు ఒకసారి ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు డిఏ ఇవ్వాలనే, అనేటువంటి ఆలోచన చేసే స్థితిలో పాలకులు కనిపించడం లేదని రవీంద్రనాధ రెడ్డి అన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ



**పొదిలి, పెన్ పవర్, మే 19**

పొగాకు రైతుల కు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు సోమవారం నాడు ఆమె తన కుమారుడు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తో కలిసి పొదిలిలోని పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు అలాగే అక్కడ జరుగుతున్న పొగాకు వేలం కార్యక్రమాన్ని వారు పరిశీలించారు అనంతరం పొగాకు రైతులతో మాట్లాడి వారి సాధక బాధలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ కష్టపడి పొగాకును పండించిన రైతులకు నష్టాలే ఎదురవుతున్నాయి అన్నారు వారి కష్టానికి ఫలితం దక్కే విధంగా ప్రభుత్వాలతో పాటు పొగాకు బోర్డు అధికారులు కూడా గట్టి కృషి చేయాలని కోరారు పొగాకు ధరల గురించి వేలం నిర్వహణ అధికారితో జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి లు ప్రత్యేకంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కెవి రమణారెడ్డి, జి శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడే ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో "తిరంగా ర్యాలీ"

అనంతరం మినీ మహానాడు

ఈ కార్యక్రమాలు జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే ముత్తుముల పిలుపు



**గిద్దలూరు పెన్ పవర్ మే 19**

భారత త్రివిధదళ సైనికులు సింధూర్ లో ప్రదర్శించిన వీరోచిత పోరాటానికి సంఘీభావంగా మంగళవారం నాడు ఉదయం 8.30 లకు గిద్దలూరు శాసనసభ్యులు " ముత్తుముల అశోక్ రెడ్డి" ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు "తిరంగా ర్యాలీ" (బైక్ ర్యాలీ) నిర్వహించనున్నారని. ఈకార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గలోని ఎన్డీయే కూటమి బీజేపీ, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు, ప్రతీ ఒక్కరూ తిరంగా ర్యాలీలో పాల్గొని భారత సైనికులకు సంఘీభావం తెలియచేయాలనీ ఎమ్మెల్యే అశోకరెడ్డి పిలుపునిచ్చారు. తిరంగా ర్యాలీ అనంతరం విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మహానాడు కార్యక్రమం నిర్వహించనుంట్లు తెలిపారు . ఈమిని మహానాడులో నియోజకవర్గ టిడిపి నాయకులు, అభిమానులు, అనుబంధ సంఘాలు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## అమడసాని ఆధ్వర్యంలో బయలుదేరిన కోవిలంపాడు టిడిపి నాయకులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 19**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మినీ మహానాడు కార్యక్రమమునకు చంద్రశేఖరపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోవిలంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలోని కందుకూరు రోడ్ లో గల మూలే బ్రహ్మరెడ్డి ఫంక్షన్ హాల్లో జరగనున్న మినీ మహానాడు కార్యక్రమంనకు కోవిలంపాడు నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బయలుదేరారు. బయలుదేరిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొనపాటి మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, పోలవరపు గురవయ్య,చావా శీనయ్య, విద్యా కమిటీ చైర్మన్ లు కాలువ నరసయ్య, బాలకాశయ్య, రావుల సూరి, కబీరు, నాయుడు వెంకటనారాయణ, యాకోబు తదితరులు ఉన్నారు.

## ఒకపక్క పురప్రజలకు దాహం దాహం - మరోపక్క మున్సిపల్ నీరు రోడ్డుపాలు

**మంచినీరు అందక పురప్రజలు ఇబ్బంది పడుతుంటే ఇలా నీరు వృధా**

**చిల్లులు,చొట్టలు పడిన పాత ట్యాంకర్లతోనే కాలయాపన**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 19:**

బాపట్ల పట్టణంలోని ప్రజలకు నీరు అందించే క్రమంలో పాత ట్యాంకర్లతో పురప్రజలకు మంచి నీరు సరఫరా చేస్తూన్న తరుణంలో ట్యాంకర్లకు చిల్లులుపడి ఉండటంతో సగం ట్యాంకర్ ఖాళీ అయిపోయే పరిస్థితి. సోమవారం ఉప్పరపాలెం గేట్ అవతలకు మంచినీరు పోసేందుకు వెళుతున్న మున్సిపల్ ట్యాంకర్ రైల్వేగేటు వేయడంతో ట్యాంకర్ కు చిల్లులు ఉండటంతో మంచినీరు వృధాగా పోయాయి. ఒకపక్క ఎండ తీవ్రతలకు దాహం దాహం అని ప్రజలు అల్లాడుతుంటే



మున్సిపాలిటీ నిర్లక్ష్యంతో ఇలా నీరు వృధాగా రోడ్డుపాలవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు సక్రమంగా మంచినీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## ఊషు రాష్ట్రస్థాయి పోటీలలో న్యూ షావోలివ్ కుంగ్ ఫూ అకాడమీ పతకాల పంట



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే19 :**

సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగ్ఫూ అకాడమీ గత 9 సవత్సరాలగా ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ వందు ఉచితముగా శిక్షణ ఇస్తూ ప్రభుత్వం చె గుర్తించబడిన ఊషు రాష్ట్రస్థాయి పోటీల్లో విజయకేతవం ఎగురవేసి జాతీయస్థాయి పోటీలకు చేరుకున్న అకాడమీ విద్యార్థులు. ఈ నెల 12,13,14వ కర్నూలు జిల్లాలో ఉషు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో న్యూ షావోలెన్ కుంగూ ఫు అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్, జూనియర్, సినియర్ విభాగాలలో 18 మంది. విద్యార్థులు పాల్గొని తమ తమ విభాగలలో అబ్బురపరచే ప్రదర్శన చేసి బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. వారిలో జాతీయస్థాయికి అర్హత సాధించిన విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో గ్రంధి గగవ్, జూనియర్ విభాగంతో బత్తుల అభిషిక్ట్, సినియర్ విభాగాలలో బత్తుల విక్రమ్, పాలపాటి నాగరాజు, షేక్ రబ్బాని పాల్గొనబోవుచున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభకార్యక్రమం ఆదివారం స్థానిక సి.ఆర్ క్లబ్లో జరిగినది. ఈ కార్యక్రమంలో న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య గారు,టి. బెనర్జీ గారు, సి.ఆర్ క్లబ్ పెద్దలు పాల్గొని విజేతలైన విద్యార్థులకు పతకాలు అందజేసి వారివి అభినందిచారు జాతీయస్థాయిలో గెలుపు సాధించాలని శుభాకాంక్షలు చెలియజేశారు. గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యంతో రాష్ట్రస్థాయిలోనే చాకచక్యంగా మార్షల్ ఆర్ట్సో మంచి శిక్షణ పొంది పల్నాడు జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టారని కొనియాడారు. అలాగే వీరికి శిక్షణ ఇస్తున్నటువంటి మాస్టర్లకు, అకాడమీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించుటకు ఎప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఇలాగే జాతీయ స్దాయిలో కూడా విద్యార్థులు గెలుపొంది రాష్ట్రానికి, మన జిల్లాకు, మన చిలకలూరిపేటకు ఎప్పుడూ మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. బెనర్జీ మరియు క్లబ్ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభివందనలు తెలియ జేశారు. ఇదే విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఆడపిల్లలున్న తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ ను సెల్ఫ్ డిఫెన్స్ చిన్ననాటి నుండే వారి మానసిక ధృడత్వానికి వారి స్థైర్యానికి నేర్పించాలని కోరారు. అకాడమీ మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ ఊషు స్టేట్ సెక్రటరి గారయిన బి.నరసింహారావు పల్నాడు జిల్లా నుండి మాకు అవకాశం ఇవ్వడం, రాష్ట్రస్థాయి పోటీల్లో మా విద్యార్థులు పాల్గొని జాతీయ స్థాయికి అర్హత సాధించడం గర్వకారణంగా వుందని, అందుకు రాష్ట్ర సెక్రటరీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మా మీద నమ్మకంతో విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు అలాగే మేము నేర్పిన శిక్షణను విద్యార్థులు చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి అకాడమీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం చాలా ఆనందంగా వుందని ఉన్నారు. ఇలానే చిలకలూరిపేట ప్రాంత ప్రజల ఆదరాభిమానాలతో మరిన్ని పోటీల్లో పాల్గొని ప్రజల మన్ననలు పొందుతామని అన్నారు. ప్రతిరోజు చిలకలూరిపేటలోని సి.ఆర్ క్లబ్ ఆవరణలో ఉదయం.6.00 నుండి గం.7.00ల వరకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమం జరుగుచున్నందున ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె.దరియా వలి, మాస్టర్ యద్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, ఇన్స్ట్రక్టర్స్ కె.రబ్బాని, యం.దుర్గా ప్రసాద్, కె.రాహుల్, బ్లాక్ బెల్టర్స్ సాకేత్, సుధీర్, ఖమృద్దీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ.

## కూటమిప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లండి - ఎమ్మెల్యే కాగిత.!









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 18**

కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం ప్రతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక తోట మూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెడన నియోజకవర్గం మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల ఆజ్ఞుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు. తెలుగుదేశం పాలనలోనే రాష్ట్రం పెడన నియోజకవర్గం అభివృద్ధి చెందాయని అన్నారు.. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీల మేరకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ప్రారంభించామని, ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశామని ఆయన అన్నారు. చేనేత కార్మికులకు 2 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు సర్వే నిర్వహిస్తుమని రోడ్లను మరమ్మత్తులు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులకున్న ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ ఏడాదికి చివరలో తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోటను ప్రభుత్వంలో జరిగిన మంచిన, వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా త్రిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా ఏడాది కాలంలో జరిగిన పెడన అభివృద్ధిని ఆయన వివరించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు.. వైసిపి అరాచక పాలనలో నానా అవస్థలు పడిన ప్రజలు చారిత్రాటకమైన విజయం చేకూర్చి పెట్టారని అన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారన్న కారణంగా పెడన మున్సిపాలిటీలో రద్దుచేసిన వృద్ధాప్య పెన్షన్లు పునరుద్ధరించాలని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన అనేక సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, బకాయిలు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ మూడు అంశాలపై మినీ మహానాడులో తీర్మానం చేయాలని ఆయన సూచించారు. పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో అసువులు బాసిన అమరవీరుడు మురళి నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, పరిశీలకులు, గొట్టముక్కల రఘురామరాజు, సాదరబోయిన ఏడు కొండలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన చేతగాని గత పాలకులవల్లే అన్నింట్లో వెనుకబడ్డాం

**ప్రశాంతంగా, సంతోషంగా ఉండే చిలకలూరిపేటకు అవలక్షణాలు అంటించిన ఘనత వారిదే : ప్రత్తిపాటి**

**కేసులు, కక్షసాధింపులు, అవినీతితో ప్రజలకు నరకం చూపించారు. : ప్రత్తిపాటి.**

**పట్టణంలోని టౌన్ హాల్ ప్రస్తుత దుస్థితికి గత ప్రభుత్వమే కారణం : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే19 :**

మారుతున్న కాలానికి అనుగుణంగా కళలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు, కళాభిమానులు, నాటకరంగ ప్రియుల అభిరుచికి తగినట్టుగా ప్రదర్శిస్తున్న కళాకారులు, నిర్వాహకుల సేవల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక సీ.ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వారు చిలకలూరిపేట నాటక కళాపరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉభయ తెలుగురాష్ట్రాల 9వ వార్షికోత్సవ సాంస్కృతిక, నాటక పోటీలకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంచి పేరున్న నటీనటుల్నిఒకచోటికి చేర్చి ప్రజలు మెచ్చేలా నాటికలు, కళాప్రదర్శనలు వేయించడం ఎంతో గొప్ప విషయమని, ఓటీటీలు, సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ కళాకారులు కళాభిమానుల్ని రంజింపచేయడం సామాన్యవిషయం కాదని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గత పాలకుల చేతగానితనంతో ప్రజల జీవితాలతో పాటు కళాక్షేత్రాలు







కూడా వెలవెలబోయాయి.. ఒకప్పుడు కళాప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిత్యం కళకళలాడిన చిలకలూరిపేట టౌన్ హాల్ వంటి కళాక్షేత్రాలను కూడా గత పాలకులు కళావిహీనంగా మార్చారని, పరిపాలనంటే ఏమిటో తెలియని వారివల్ల ప్రజలే కాకుండా కళా నిలయాలు, కళాకారులతో పాటు ప్రజలు కూడా నానా అవస్థలు పడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజాపాలన తెలియని ప్రబుద్ధుల నిర్వాకాలవల్లే రాష్ట్రం, ప్రజలు అన్నింట్లో వెనుకబడ్డారన్నారు. కేసులు, కక్ష సాధింపుల సంస్కృతి తీసుకొచ్చిన గత పాలకుల మూర్ఖపు విధానాలతో 5 ఏళ్లపాటు ప్రజలు నరకం అనుభవించారన్నారు. ఎప్పుడూ ప్రశాంతంగా, సంతోషంగా ఉండే నియోజకవర్గ ప్రజల్లో విద్వేషాలు రేపి, చిలకలూరిపేట ప్రాంతానికి కొత్త అవలక్షణాలు అంటించిన ఘనత గత పాలకులేదేనని ప్రత్తిపాటి చెప్పారు. అటువంటి పరిస్థితులు మరలా రాకూడదనేఅందరూకోరుకుంటున్నారని, నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే తన కోరికని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి సాధించిన నిధులు, చేసిన అభివృద్ధిని ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మెచ్చుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పేట ప్రజల సంతోషం కంటే తనకేదీ ముఖ్యం కాదని, వారికోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తాను ఎప్పుడూ ముందే ఉంటానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం టౌన్ హాల్ ను మార్చేశారని, దాన్ని మరలా యథాస్థానంలో కొనసాగేలా చేస్తానని ప్రత్తిపాటి తెలిపారు. సీ.ఆర్ క్లబ్ నిర్వాహకులు కళలు, నాటకాలను ప్రోత్సహించడమేగాక, కళాకారుల్ని గుర్తించి సన్మానించడం అభినందించాల్సిన విషయమన్నారు. నియోజకవర్గంలో కళలను ప్రోత్సహిస్తున్న ముత్తవరపు సురేశ్ బాబు, శ్రీనివాసరావు వారి బృందాన్ని ప్రత్తిపాటి పేరుపేరునా అభినందించారు. అమృతవర్షిణి, లహరి వంటి నటీమణుల్ని సన్మానించడంద్వారా సీ.ఆర్ క్లబ్ నిర్వాహకులు ఒక మంచి స్నేహపూర్వక వాతావరణం కల్పించారని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, పావులూరి శ్రీనివాసరావు నరసింహ రావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి వారి

# జీవ ధ్వజ స్తంభం ప్రతిష్ఠ,మహా కుంభాభిషేకం

### - హాజరైన రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్,డోల బాల వీరాంజనేయ స్వామి

















**పెన్ పవర్, మే 19, అద్దంకి**

నియోజకవర్గ కేంద్రంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానములో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి జీవ ధ్వజ స్తంభం ప్రతిష్ఠ, విమాన శిఖరం కు మహాకుంభాభిషేక మహోత్సవములను జన సంద్రం మధ్యలో అంగరంగ వైభవంగా శాస్త్రోక్తంగా శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శిష్యులు ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి జీ ఆద్వర్యంలో సోమవారం వేదపండితులు, ఆలయ వేద పండితులు హరి శంకర్ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నారాయణ, అర్చకులు కలిసి వేద మంత్రాలతో కనుల పండుగ గా ఘనంగా నిర్వహించారు. ఈ మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు,కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు లు పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి ఉదయం 7 గంటలకు యాగశాల లో గురువందనం,గణపతి పూజ,మహా పూర్ణాహుతి,హోమాలు నిర్వహించారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉదయం 5.30 గంటలకు అద్దంకి పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ సమీపంలో ఉన్న గుండ్లకమ్మ నది నుండి నదీ జలాలతో సుమారు 4 వేల మంది మహిళా భక్తులు మహా కుంభాభిషేక కలశ శోభా యాత్ర పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్, మెయిన్ రోడ్, పురపాలక సంఘం కార్యాలయం,ఆర్టీసీ బస్టాండ్, భవానీ సెంటర్ మీదుగా సుమారు ఆరు కిలోమీటర్ల దూరం లో ఉన్న సింగరకొండ పుణ్య క్షేత్రానికి చేరుకొని అక్కడ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం నకు ముందుగా ఏర్పాటు చేసిన డ్రమ్ము లల్లో నిల్వ ఉంచిన నదీ జలాలు ను మహిళా భక్తులు మహా కుంభాభిషేక కార్యక్రమంలో జలాలను వదిలారు.ఈ కలశ యాత్ర లో ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్రం నుండి తెప్పించిన గజ ఏనుగు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. కేరళ డప్పుల, మహిళ ల కోలాటాలు,డి జె సౌండ్ తో కలశ యాత్ర భారీగా సాగింది. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి మూల విరాట్ వద్ద శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి వారు శ్రీ ప్రసన్నాంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముందుగా నిర్ణయించిన ముహూర్త సమయం ఉదయం 9.03 గంటలకు స్వామి వారి జీవ ధ్వజ స్తంభం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజ స్తంభం ప్రతిష్ఠ మహోత్సవం ను అత్యంత అద్భుతంగా నిర్వహించిన అనంతరం భారత దేశం లోని పుణ్య నదులు కావేరి,గంగా, యమునా సరస్వతి కృష్ణా గోదావరి నదులు లోని నదీ జలాలు,దేశంలోని 3 సముద్రాల నుండి తెచ్చిన సముద్ర జలాలు, మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో నిష్టగా ఉండి అద్దంకి గుండ్లకమ్మ నది లో స్నానమాచరించి సుమారు 6 కిలోమీటర్ లు పాద యాత్ర చేసి తెచ్చిన కలశాల లోని నదీ జలాలతో విమాన శిఖరం కు మహా కుంభాభిషేక మహోత్సవం ను అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారి మూల విరాట్ కు పంచామృత అభిషేకాలు,పాలభిషేకాలు విశేషంగా నిర్వహించారు.అనంతరం వేద మంత్రాల మధ్యన అద్దంకి శాసన సభ్యులు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి కి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం స్వామిజీ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కి హారతి ఇచారు. ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముఖ్య అతిథులు ఆత్మీయ అతిథులు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఇంటూరి నాగేశ్వరరావు కు స్వామి వారి దర్శనం కల్పించి వారికి వేద పండితులచే ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా సహాయ కమిషనర్ ఆలయ కార్యనిర్వహణాధికారి మదమంచి తిమ్మనాయుడు ఆలయ ప్రధాన అర్చకులు,అర్చకులు ముఖ్య అతిథులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్షేత్ర ప్రాంగణంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రారంభ శిలా ఫల కాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్షేత్రం భక్తుల పాలిట కొంగు బంగారం గా విరాజిల్లుతూ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. స్వామి వారి రాతి మండపం నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందిస్తూ వారిని కొనియాడారు.ఈ క్షేత్ర అభివృద్ధి కి నా వంతుగా సహాయ,సహకారాలు ఎల్లపుడూ ఉంటాయన్నారు. రాష్ట్రంలో ప్రధాన దేవస్థానాలకు సమానంగా సింగరకొండ లోని ప్రసన్నాంజనేయ దేవాలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.క్షేత్ర ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో భక్తులకు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి జీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ప్రవచనాలు చేసారు. మధ్యాహ్నం దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 30 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.క్షేత్ర ప్రాంగణంలోని అన్ని సామాజిక వర్గాల సత్రాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో విమాన శిఖరం ప్రధాన దాతలు నల్లమలపు విజయభాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు,రాతి మండపం నిర్మాణ ప్రధాన దాతలు కోట శ్రీనివాస్ కుమార్ కుటుంబసభ్యులు,కాట్రగడ్డ అనిల్ కుమార్ కుటుంబసభ్యులు,గుంజి కృష్ణారావు కుటుంబ సభ్యులు,ధ్వజ స్తంభం దాతలు మేదరమెట్ల శంకరా రెడ్డి కుమారులు రాజశేఖర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు,అన్ని శాఖల అధికారులు,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం మాజీ ఈ ఓ లు, మహా కుంభాభిషేక మహోత్సవం కు ప్రత్యేక అధికారిగా నియమితులైన మంగళగిరి శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలా కుమార్,అద్దంకి పరిసర దేవస్థానములు అధికారులు,30 వేల మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చీరాల డి ఎస్ పి మెయిన్ ఖాన్ పర్యవేక్షణ లో అద్దంకి పట్టణ సి ఐ ఏ సుబ్బరాజు ఆద్వర్యంలో అద్దంకి రూరల్ సి ఐ డి మల్లికార్జున రావు అద్దంకి,మేదరమెట్ల,కొరిశపాడు,రేణింగవరం, సంతమాగులూరు ఎస్ ఐ లు సుమారు 500 మంది పోలీసులు,మహిళా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.అలానే మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు.

## భవిత సెంటర్లను విద్యార్థులు వినియోగించుకోవాలి

### - ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు

**పెన్ పవర్, మే 19, అద్దంకి**

సమగ్ర శిక్ష, బాపట్ల వారి ఆదేశాల మేరకు 18 సంవత్సరాల లోపు ఉన్న విభిన్న ప్రతిభావంతులను గుర్తించే కార్యక్రమము ఈ నెల 13వ తేదీ నుండి జూన్ 9వ తారీకు వరకు జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన విద్యా వనరుల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని ఐ పి ఆర్ పి ఎస్ లు ఫిలిప్ రెడ్డి, కోటేశ్వరరావు లు ఇప్పటివరకు కొంతమంది విద్యార్థులను గుర్తించారు. గుర్తించిన వారి వివరములు సంతమాగులూరు గ్రామానికి చెందిన కావూరి మనస్విని 6 సంవత్సరాలు 2 పుట్ట వారి పాలెం గ్రామానికి చెందిన అద్దంకి వెంకట్ నాలుగు సంవత్సరాలు 3 షేక్ నఫియా 5 సంవత్సరాలు విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులను మండల కేంద్రమైన సంతమాగులూరు లో ఉన్న భవితా సెంటర్లో చేర్పించి, విద్యా, మానసిక ఎదుగుదలకు సహకరించవలసినదిగా తల్లిదండ్రులను కోరారు. భవిత సెంటర్ ద్వారా విద్యార్థులకు రవాణా భత్యము, ఎస్కార్ట్ అలవెన్స్, హోమ్ బేస్డ్ అలవెన్స్, బాలికలకు స్టైఫండ్, ఫిజియోథెరపీ, అవసరమైన వారికి ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, శస్త్ర చికిత్సలు సమగ్ర శిక్ష ద్వారా అందించడం జరుగుతుందన్నారు . గత విద్యా సంవత్సరం వరకు 220 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు . గత సంవత్సరంలో 1,90,000/ విలువైన స్కాలర్షిప్స్ ను వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు వేమవరపు కోటేశ్వరరావు, డి దినేష్ కుమార్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు,మార్చి 2025 నందు మన మండలం నుండి అయిదుగురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వీరిలో నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణులైనారన్నారు. వీరిలో మండలంలోని చవిటి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి గుండపనేని రాకేష్ కుమార్ (361 మార్కులు) 2. మందా వెంకటేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కినవారిపాలెం (350 మార్కులు) 3. జొన్నలగడ్డ సుమంత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిన్నెకల్లు (291 మార్కులు) 4. షేక్ వైయకంటి ఖాదర్ భాష బాలాజీ హై స్కూల్ (240 మార్కులు) భవిత సెంటర్లో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వడం జరిగిందని విద్యా శాఖ అధికారులు తెలిపారు.

# అట్టహాసంగా బాపట్ల నియోజకవర్గ మహానాడు

### భారీగా హాజరు అయిన నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు







బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు నక్కల వెంకటస్వామి నాలుగు మండలల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు,మహిళా కమిటీ నాయకులు,అనుభంద విభాగ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 19**

సోమవారం బాపట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయయం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ మహానాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదే విధంగా ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలం,బలగం కార్యకర్తలు అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పాటు పడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులలో సమూచిత స్థానం కలిపిస్తామని అన్నారు అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి పార్టీల తో కలిసి ముందు వెళ్లి ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త కష్టపడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు భావుడా చెర్మన్ సలగల రాజశేఖర్ బాబు రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ

## పి జి ఆర్ ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 19**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. 170 దరఖాస్తులు నమోదయ్యాయి. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ సావధానంగా విన్నారు. వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కొన్నిటిని క్షేత్రస్థాయి పరిశీలనకు, మరికొన్నింటిని విచారించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పరిష్కారమైన అర్జీకి సంబంధించిన సదరు ఫిర్యాదుదారుడి ఇంటి వద్దకు వెళ్లి ఫోటో అప్ లోడ్ చేయాల్సి ఉందన్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ తో దేశ శక్తిసామర్థ్యాలను మోదీ ప్రపంచానికి చాటిచెప్పారు

**ఆపరేషన్ సిందూర్ లో భారత త్రివిధదళాలు చూపిన అసమాన ధైర్యసాహసాలకు యావత్ దేశం గర్విస్తోంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట పట్టణంలో కోలాహలంగా సాగిన తిరంగా ర్యాలీ -వీధుల్లో మార్మోగిన జైహింద్.. భారత్ మాతాకీ జై నినాదాలు.**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే19**

అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదశిబిరాల ధ్వంసంతో భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతలో భాగంగా తీసుకున్న సాహసోపేతమైన చర్యలకు, దేశ రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు అన్నివేళలా అండగా నిలిచారని ప్రత్తిపాటి చెప్పారు. ఉగ్రదాడిపై భారత్ సాగించిన ఆపరేషన్ సింధూర్ కు మద్ధతుగా పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన తిరంగా ర్యాలీలో కూటమినేతలతో కలిసి ప్రత్తిపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు.

**దేశాన్ని ఉగ్రవాద రహితంగా తీర్చిదిద్దాలన్నదే మోదీ లక్ష్యం : ప్రత్తిపాటి**

26 మంది సాధారణ పౌరులను బలితీసుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం పాకిస్తాన్ లోని ఉగ్రశిబిరాలపై దాడులు జరిపి100మందికి పైగా ఉగ్రవాదుల్ని అంతంచేయడం దేశానికే గర్వకారణమన్నారు. ఈ చర్యకు కులమతాలు.. ప్రాంతాలకు అతీతంగా దేశమంతా మద్ధతు పలకడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. భారత్ తో పెట్టుకుంటే ఎవరైనా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని, ఉగ్రరహిత దేశంగా దేశాన్ని తీర్చిదిద్దాలన్న గొప్ప లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ లో భారత త్రివిధ దళాలు చూపిన అసమాన ధైర్య సాహసాలకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందన్నారు. సరిహద్దుల్లోని అమాయక పౌరుల్ని లక్ష్యంగా చేసుకొని పాక్ జరిపిన దాడుల్ని భారత సైన్యం సమర్ధవంతంగా తిప్పికొట్టిందన్నారు. భారత్ యుద్ధరీతులు, సైనికబలానికి భయపడే పాక్ కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణకు అంగీకరించిదన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోదీ దేశాన్ని ఒకతాటిపైకి తెచ్చారని ప్రత్తిపాటి తెలిపారు. తిరంగా యాత్రలో పాల్గొన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, కౌన్సిలర్ లు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సి.ఐ రమేష్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి వారి నిశ్చితార్ధ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని



**పామూరు, పెన్ పవర్,మే19**

అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజు, బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, దొరసాని దంపతుల కుమారుడు వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్ధ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**పామూరు సిఐ భీమా నాయక్**




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 19**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఒడియ రాజులనగర్ లో వెలసిన రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్లను ప్రశాంతంగా జరుపుకోవాలని పామూరు సిఐ భీమా నాయక్ సూచించారు వడియరాజుల నగర్ నందు గ్రామ పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరుగుతున్న రాచూరి పెద్దమ్మ తల్లి తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు గ్రామస్తులంతా ఐక్యంగా తిరుణాల నిర్వహించుకోవాలని సూచించారు ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా శాంతియుతంగా జరిగే విధంగా సహకరించాలని తెలిపారు ఎవరైనా ఘర్షణకు పాల్పడినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఐకమత్యంగా కలిసి తిరుణాల జరుపుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఆర్ సుమన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై కలెక్టర్ కి వినతి

**వేటపాలెం,పెన్ పవర్, మే 19**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలపై చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రాఘవ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాధు రాఘవ మాట్లాడుతూ పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరా ఒక ఫేస్ రిపేర్ అయ్యి దాదాపుగా ఎనిమిది నెలలు కాలం అయినప్పటికీ ఆ ఫేస్ ని మరమ్మత్తులు చేయకుండా అప్పటినుండి రామన్నపేట సబ్స్టేషన్ నుంచి టెంపరరీగా సప్లై ఇవ్వటం జరిగింది. దీనివలన గ్రామంలో లో వోల్టేజ్ సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలానే నిరంతరం పందిళ్ళపల్లి గ్రామం ప్రజలు కరెంటు కోతలు బాగా ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను ప్రజలు ఎన్నోసార్లు పై అధికారుల దృష్టికి చాలా సార్లు తీసుకెళ్లిన పరిష్కారం దక్కలేదు అన్నారు. సోమవారం కలెక్టర్ ని గ్రీవెన్స్ సెల్లులో కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది అని ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి

**తమ సమస్యలను విన్నవించుకున్న 50 మంది అర్జీ దారులు**

**నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి**

**పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే**

**ఉపేక్షించబోము జిల్లా ఎస్పీ తుషార్ దూడి**




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 19:**

నిర్ణిత గడువులోగా అర్జీ దారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిచిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలను స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, ఇతర సమస్యలపై వచ్చిన 50 అర్జీలను ఎస్పీ పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో;మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి;పంపాలని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేలకోట్ల చెత్తపన్నులేసి, కోట్లటన్నుల చెత్తను పోగుపెట్టిన ఘనత జగన్ దే

**అక్టోబర్ నాటికి డంపింగ్ యార్డుల్లోని చెత్త తొలగించి సుందరీకరించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డంపింగ్ యార్డ్ లోని రెండులక్షల టన్నుల చెత్త తరలింపునకు రూ15 కోట్లు ఖర్చు చేస్తున్నాం : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే19 :**

చిలకలూరిపేట: ప్రజలపై వేలకోట్ల చెత్తపన్ను వేసి, కోట్లటన్నుల చెత్తను సద్వినియోగం చేయకుండా రాష్ట్రమంతా పోగుపెట్టిన అసమర్ధ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని, చిలకలూ రిపేట డంపింగ్ యార్డ్ పరిధిలోనే 2లక్షల టన్నుల చెత్తను గత ప్రభుత్వం పోగు పెట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణ సమీపంలోని మానుకొండవారి పాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ప్రత్తిపాటి. నూతనంగా ఏర్పాటుచేసిన సీల్డ్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ ను ప్రారంభించారు. గతంలో నిల్వఉంచిన చెత్తతో పాటు, ఎప్పటికప్పుడు సేకరిస్తున్న చెత్తను అక్టోబర్ లోపు పూర్తిగా తొలగించి డంపింగ్ యార్డ్ ను శుభ్రపరిచి, సుందరీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి చెప్పారు. డంపింగ్ యార్డ్ ను బాగుచేసి, మంచి మొక్కలు నాటి చుట్టు పక్కల ఉండే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. 2 లక్షల టన్నుల చెత్తను వేరేచోటికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్న ప్రత్తిపాటి టన్నుకు రూ.750 చొప్పున రూ.13 నుంచి రూ.15కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు నిల్వఉంచిన చెత్తను పూర్తిగా తొలగించాక, మరలా వచ్చేచెత్తను కూడా ఎప్పటికప్పుడు చెత్తసేకరణ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కార్యాచరణలో భాగంగానే చెత్త తరలింపున చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే రోజువారీ చెత్తను ఎప్పటికప్పుడు జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నామని, చెత్తరహిత స్వచ్ఛ చిలకలూరిపేట పట్టణమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ లో ఎక్కడా పట్టణంలో గానీ, డంపింగ్ యార్డ్ లో గానీ చెత్తనిల్వలు లేకుండా చూడటమే ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల డంపింగ్ యార్డుల్లోని వ్యర్థాలను తొలగించి, వాటిని మంచి పార్కులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ప్రజల కోసం ఏమీ చేయకుండా చెత్తపన్నులు వేసి దోచుకున్నగత ప్రభుత్వానికి, ప్రజారోగ్యం దృష్ట్యా వారి సంతోషంకోసం జనావాసాల సమీపంలో చెత్తలేకుండా చేస్తున్న కూటమిప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ప్రత్తిపాటి సూచించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారంతో పాటు ప్రజల ఆరోగ్యమే కూటమిప్రభుత్వానికి ముఖ్యమని ఆయన తెలిపారు. స్వచ్ఛ చిలకలూరిపేటలో భాగంగా వందరోజుల్లోనే స్థానిక డంపింగ్ యార్డ్ ను సుందరీకరించి మంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డంపింగ్ యార్డ్ లోని సిబ్బంది, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి, చెత్తసేకరణలో ఎదురవుతున్న సమస్యలు.. వాటి పరిష్కారంపై వారితో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీం, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, ముల్లా కరిముల్లా, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు శ్రీశైలం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

## బస్సు నడిపి అందరినీ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే ఇంటూరి








**కందుకూరు పెన్ పవర్, మే 19**

కందుకూరు శ్రీశైలం బస్సును కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం కందుకూరు డిపో నందు జెండా ఊపి, బస్సును తాను స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులకు ఇవి మంచి అవకాశం అని అన్నారు. ఈ అవకాశాన్ని కందుకూరు ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు కి మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. డిపో మేనేజర్, డిపో ఇంజనీర్ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 4.30లకు కందుకూరు డిపో నందు బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు శ్రీశైలం చేరుతుందని తెలిపారు. మరలా మధ్యాహ్నం ఒంటిగంట నుండి శ్రీశైలం నుంచి బయలుదేరి కందుకూరుకు వస్తుందని ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రయాణికులకు తెలిపారు. ఆర్టీసీ డిపోలో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పోలేరమ్మ తిరునాళ్ళ లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ మే 19**

గిద్దలూరు మండలం, పొదలకొండపల్లె పంచాయతీలోని పొట్టిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం నిర్వహించిన పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆగ్రామ ప్రజాఆహ్వానం మేరకు పాల్గొని పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల గ్రామ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పోలేరమ్మ దర్శనం అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల ను ఘనంగా సత్కరించారు ఈ ఏడాది మంచి వర్షాలు కురిసి పంటపొలాలు బాగపండి రైతులు , ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని , నియోజకవర్గ అబివృద్ధికి , తాను చేసే మంచి పనులకు తగిన శక్తిని ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు భారీగా తరలి వెళ్ళిన టిడిపి శ్రేణులు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 19**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు చంద్రశేఖరపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలం నుండి కనిగిరి పట్టణంలోని లోని కందుకూరు రోడ్డులో గల మూలే బ్రహ్మ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమమునకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి యన్. సి. మాలకొండయ్య, సి యస్ పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బూరి రమేష్, చావా చంద్రశేఖర్, అట్లూరి రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, తోట చిన్న, సంగిశెట్టి పేరయ్య, బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, షేక్ అక్బర్, సంగిశెట్టి రమేష్, గురు కృష్ణ, వెంకట్రామయ్య, షాన్ తదితరులు తరలి వెళ్లారు.

## వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న చీపు శ్రీను

### తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 19**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శి గుంటపేట గ్రామమునకు చెందిన బీసీ నేత చీపు శ్రీను వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం కనిగిరి పట్టణంలోని కందుకూరు రోడ్డులో గల మూలే బ్రహ్మ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మినీమహానాడు జరుగుచున్న సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరిని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితునై పార్టీలో చేరినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో మెలిగి పార్టీ కోసం పని చేస్తానన్నారు. వీరి వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రసన్నాంజనేయ సన్నిధిలో ఇంటూరి

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు





**కందుకూరు పెన్ పవర్, మే 19:**

బాపట్ల జిల్లా అద్దంకి మండలం శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద నూతన ధ్వజస్తంభం, ఆలయ కలిశ పునఃప్రతిష్ట, మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ, ఆలయ వేద పండితులు ఇంటూరి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన పీఠాధిపతుల వద్ద ఇంటూరి కుటుంబం ప్రత్యేక ఆశీర్వచనాలు తీసుకున్నారు. శింగరకొండ జరుగుతున్న దైవందిత కార్యక్రమాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య.

### కొమరోలు మండలం కిష్టం పల్లెలో విషాదం.

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై నాగరాజు.

**కొమరోలు పెన్ పవర్ మే 19**



కొమరోలు మండలం కిష్టం పల్లె గ్రామానికి చెందిన కే .మహేష్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కొమరోలు ఎస్సై జె నాగరాజు తెలిపారు. మహేష్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని, వాటిని భరించలేక ఈ నెల 16వ తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు, ఆ మేరకు కుటుంబ సభ్యులు మహేష్ ను గిద్దలూరు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి మహేష్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు మార్కాపురం ఆసుపత్రికి తరలించారు .అక్కడ కూడా మహేష్ ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో వైద్యుల సలహా మేరకు అతనిని ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతున్న మహేష్ ఈ నెల 17వ తేదీ మరణించాడని ఎస్సై చెప్పారు. మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# ఈనెల 20న గిద్దలూరులో నిర్వహించే మినీ మహానాడును జయప్రదం చేయాలి

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుకూరు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడుకు ఏర్పాట్లు పూర్తి.

### గిద్దలూరు లోని విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపంలో మినీ మహానాడు.

### కొమరోలు మండలం నుంచి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు హాజరై, మినీ మహానాడు ను జయప్రదం చేయండి.

### మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల సీనియర్ టిడిపి నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ హసీనా.







**కొమరోలు పెన్ పవర్ మే 19**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ మంగళవారం గిద్దలూరులో నిర్వహించే మినీ మహానాడుకు కొమరోలు మండలం నుంచి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు హాజరై మినీ మహానాడు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్ ,మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ హసీనా కోరారు. మినీ మహానాడు కార్యక్రమాలు గిద్దలూరు లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపం లో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కానున్నాయని, ఆ కార్యక్రమాలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని వారు తెలిపారు. కావున కొమరోలు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన పార్టీ కమిటీలు ,నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా అత్యధిక సంఖ్యలో తరలివచ్చి మినీ మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# కళాజాత ద్వార హెచ్.ఐ.వి /ఎయిడ్స్ పై అవగాహన'

**గిద్దలూరు పెన్ పవర్ మే 19**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ సంస్థ ప్రకాశం జిల్లా కళాజాత బృందాలను ప్రారంభించ్చారు .ఈ కార్యక్రమమలో భాగముగా శ్రీ విఘ్నేశ్వర సొసైటీ,ప్రసాద్ బాబు కళాజాత బృందం సోమవారం నాడు గిద్దలూరు పట్టణం బస్ స్టాండ్ లో వీధి నాటకముల ద్వార హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది,ఎలా వ్యాపించదు, హె చ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్.ఐ.వి /ఎయిడ్స్- క్షయ వ్యాధి సంబంధం గురించి,హెచ్.ఐ.వి ఉన్న గర్భిణి నుంచి బిడ్డకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి,సుఖవ్యాధులు , చికిత్స గురించి,కండోమ్ యొక్కఉపయోగం గురించి, హెచ్.ఐ.వి /ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి ప్రజలలో విస్తృతంగా అవగాహనా కల్పించారు, హెచ్.ఐ.వి పరీక్ష అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా చేస్తారని , హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారు ఏఆర్ టి కేంద్రాల ద్వారా ఇచ్చే మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని , క్రమం తప్పకుండా సి డి 4 , వైరల్ లోడ్ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు .కార్యక్రమమలో జిల్లాలోనిస్థానిక ప్రివెన్షన్ యూనిట్ ఎన్జీఓ హెచ్ఐసి ప్రాజెక్ట్ డైరెక్టర్ టి .ఆనంద్ బెంజిమెన్ , డిపో మేనేజర్ వి చంద్ర శేఖర్ ,ఖాజావాలి స్టాఫ్ భవాని, రిబ్కా, సునీత కరుణ ,,కళాజాత బృందం , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రతి పధకాన్ని ప్రజలకు అందజేస్తాం

## గత ఐదేళ్ళ వైసీపీ పాలన దోచుకోవడం, దాచుకోవడమే

## మినీ మహానాడుకు పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు







**కావలి పెన్ పవర్ - మే 19**

ప్రతి పధకాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఒక అజెండాతో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నాయకులతో కలిసి మహానాడు లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పలు తీర్మానలకు ఆమోదం తెలిపారు. కావలి నియోజకవర్గంలో దామవరం విమానాశ్రయం, రామాయపట్నం పార్టు, బీపీసీయల్ కంపెనీ ను నిర్మిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. అలాగే బిట్రగుంటలో వందే భారత్ సర్వీస్ సెంటర్, మల్టి మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానించారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించి త్వరలోనే అన్నీ వచ్చేలా ఏర్పాటు చేస్తానన్నారు. కావలి రూలర్ మండలానికి, అల్లూరుకు సంబందించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు అల్లూరు బైపాస్ తో జువ్వలదిన్నె ఫిషింగా హార్బర్ మీదగా జాతీయ రహదారి 4 లైన్లతో నిర్మాణానికి తీర్మానం చేశారు. కావలి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉదయగిరి రోడ్డు నుండి జాతీయ రహదారి వరకు పడమర వైపున బైపాస్ నిర్మాణానికి, కావలి పట్టణం తూర్పు, పడమరలను అనుసంధానం చేస్తూ రైల్వే అండర్ పాస్ లను నిర్మాణం చేయాలని, కావలి పట్టణంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు నిర్మాణం కోరుతూ, మినీ స్టేడియం ఏర్పాటు చేయలవలసినదిగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానాలు చేశారు. అలాగే గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డు, చల్లంచర్ల రోడ్డు, దగదర్తి మండలంలో పలు రోడ్లు నిర్మించారన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# ఎస్.డబ్ల్యూ.పి.సి. షెడ్డును పరిశీలించిన ఎంపీడీవో

## గ్రామంలో తడి, పొడి, చెత్త పై ప్రజలకు అవగాహన








**కావలి రూరల్ - పెన్ పవర్ మే 19**

కావలి రూరల్ మండల పరిధిలోని గౌరవరం పంచాయతీలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును సోమవారం ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరించాల్సిందేనని స్పష్టం చేశారు. స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఈరోజు గౌరవరం పంచాయతీలో తడి, పొడి చెత్త ను ఇంటి నుంచే వేర్వేరుగా అందించేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ చెత్త నుంచి సంపద తయారీ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ఐడిఆర్ఎస్ నుంచి ఫోన్ కాల్స్ వస్తాయని, చెత్త సేకరిస్తే ఒకటిని నొక్కాలని, చెత్త తీసుకెళ్లకుంటే 2 నొక్కాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖిల తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు అజెండా నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం

## శాఖల పరంగా అభివృద్ధి,అన్ని వర్గాలకు సమతుల్య సంక్షేమం, అందే విధంగా తీర్మానాలు.

## కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ తెలుగుదేశం -ఎమ్మెల్యే కాకర్ల సురేష్.







**ఉదయగిరి పెన్ పవర్ మే 19**

ఉదయగిరి నియోజకవర్గం మినీ మహానాడు అజెండా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ద్వేయంగా తీర్మానాలను ఆమోదించారు. సోమవారం వింజమూరు మండల కేంద్రం లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, వివిధ కారణాలతో, అసువులు బాసిన వారికి, మరియు పహల్గంలో ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన వారికి, పాకిస్తాన్ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, అన్ని వర్గాలకు సమతుల్యంగా సంక్షేమ పథకాలు, అన్ని శాఖల పరంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా, తీర్మానాలు చేశారు. పార్టీ విధివిధానాలు, తెలుగుదేశం పార్టీ స్థాపించడానికి గల కారణాలు, స్థాపించిన తర్వాత జరిగిన పురోగ అభివృద్ధి, సంక్షేమం, ఎదుర్కొన్న ఆటుపోట్లు, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన నష్టం, టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పది నెలల కాలంలో చేసిన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం, అమరావతి, పెట్టుబడులు, పరిశ్రామిక రంగ అభివృద్ధి, నియోజకవర్గంలోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, జరిగిన అభివృద్ధిపై, టిడిపి నేతలు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన పార్టీని స్థాపించారు అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 97 వేల సభ్యత్వాలు 56 శాశ్వత సభ్యత్వాలు మనం సాధించిన ఘనత అని తెలియజేశారు. 175 నియోజకవర్గాల్లో మన నియోజకవర్గం 12వ స్థానంలో ఉందన్నారు. 143 పంచాయతీలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నానని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నానన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు విరివిరిగా బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని నాలుగు సంవత్సరాలలో రెవిన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఘటిక సిద్దేశ్వరం, ఉదయగిరి కోట, శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానాలను కలుపుతూ టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. దీని ద్వారా ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయ వనరులు చేకూరుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో, పెన్షన్ దారులకు 4000 పింఛన్, ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం డీఎస్సీ ఏర్పాటు చేసిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు అందజేస్తున్నారు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వం ప్రారంభించనున్నదని తెలిపారు.ముఖ్యంగా మహానాడులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, ఆయుర్వేద కళాశాల, ఎం ఎస్ సి పార్క్ ఏర్పాటు, సీతారాంపురం హై స్కూల్ నుండి హైవే వరకు డబుల్ రోడ్డు, ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయుట, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించుట, రైతు బజార్లు, రైతులకు సబ్సిడీ ద్వారా మందు పిచికారి డ్రోన్లు అందజేయుట, సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట, 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందజేయుట, బీసీ వసతి గృహాలకు నిధులు కేటాయించి వసతులు కల్పించుట, మైనార్టీ, ఎస్సీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలను జిల్లా కమిటీకి అందజేయడం జరుగుతున్న అన్నారు. మినీ మహానాడులో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వరదల నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు ముఖ్యంగా జమ్మలపాలెం సర్పంచి బుర్రి శ్రీ వేణి వింజమూరు సర్పంచ్ నల్లగొండ సృజన వింజమూరు వైస్ ఎంపీపీ ఆనంగి రమణయ్య ఉదయగిరి మైనార్టీ నాయకులు సౌరుద్దీన్ సీతారాంపురంలోని కరుడుగట్టిన వైసిపి 15 కుటుంబాలు తెలుగుదేశం లో చేరారు. ఎంతో కన్నుల పండుగగా జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఉదయగిరి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వికాస్ హరి కృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య,రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, బీసీ సెల్ అధికార ప్రతినిధి, గంజాం రాఘవేంద్ర, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి టీఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మోట్ల సత్యం వాణిజ్య విభాగ కార్యదర్శి, చంద్ర అబ్బయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, వంటేరు జయచంద్రారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి యారవకృష్ణయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర, మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు, దామా మహేష్, చీదర్ల మల్లికార్జున, గువ్వాడ శ్రీనివాసులు, కలివేల జ్యోతి, జలదంకి మండలం ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, కలిగిరి ఎం పీపీ మెట్టుకూరి శిరీష, వింజమూరు మండలం మాజీ ఎంపీపీ చల్లా భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర్లు, ఏపీ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, జిల్లా టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసు మల్లి వెంకటసుబ్బయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కాకి ప్రసాద్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం దేవ ప్రసన్న, మండల కన్వీనర్లు కప్ప ప్రభాకర్ రాజు, చింతనబోయిన బయన్న, పేలపూడి వెంకటరత్నం, చంద్ర మధుసూదన్ రావు, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మావిళ్ళపల్లి ఓంకారం, పులిగుంట్ల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, నియోజకవర్గంలోని మాజీ ఎంపీటీసీలు సర్పంచులు క్లస్టర్ యూనిట్, బూతు, కన్వీనర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్యాంపును సద్వినియోగం చేసుకోండి అర్బన్ సీఐ రమేష్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే19**

మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోండి అర్బన్ సిఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడింది నేడు, ఆధునిక జీవనశైలి కారణంగా కంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయి. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల, వారు తరచుగా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం వారికి ఒక వరంలా మారింది. ఈ శిబిరంలో, నిష్ణాతులైన వైద్యులు పేద ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. అలాగే, శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలు తమ కంటి సమస్యలకు పరిష్కారం అవుతుందని ఈ శిబిరం వారి మానవతా దృక్పథానికి నిదర్శనం. ఈ శిబిరాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు %ఊశ్రీఊప్పు% రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు ఎంతో కష్టపడుతున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన పేట అర్బన్ సీఐ రమేష్ . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పావులూరి వెంకటేశ్వర్లు, కరణం వెంకట శివ,అరె మల్లి, ఈఊరి బ్రహ్మనందం, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## స్పెషల్ ఆధర్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎంపీడీవో

**కావలి రూరల్ - పెన్ పవర్ - మే 19**

కావలి రూరల్ మండల పరిధిలోని గౌరవరం, చెంచుగాని పాలెం, రెండు పంచాయతీలకు సంబంధించి స్పెషల్ ఆదర్ క్యాంపును గౌరవరం సచివాలయంలో సోమవారం ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు నుండి కావలి మండలంలో ఎస్టీలకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే గౌరవరం గ్రామంలోని సచివాలయంలో చెంచుగాని పాలెం, గౌరవరం ఈ రెండు పంచాయతీలో ఉండే ఎస్టీలకు ఈ స్పెషల్ ఆదర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ రెండు పంచాయితీల పరిధిలో ఆధార్ కార్డు లేనటువంటి కుటుంబాలను గత రెండు రోజుల నుండి గుర్తించి వాళ్లకి అవగాహన కల్పించి గౌరవరం సచివాలయంలో నిర్వహించే స్పెషల్ ఆదార్ క్యాంపు లో ఆధార్ కార్డు లేనటువంటి గిరిజనులకు ఆధార్ కార్డులు వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రెండు పంచాయతీల పరిధిలోని ఎస్టి కులాలకు చెందిన ప్రజలందరూ ఈ క్యాంపును ఉపయోగించుకోవలసినదిగా ఎంపీడీవో సూచించారు. అలాగే సచివాలయంలో పనిచేసే సిబ్బంది అందరూ కూడా పూర్తిస్థాయిలో విధులకు హాజరై ఇక్కడికి వచ్చేటటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖిల, ఏపీవో పిఎమ్ఓ ఐటిడిఏ నెల్లూరు కార్యాలయం నుండి మస్తాన్, ఆధార్ సెంటర్ సూపర్వైజర్ అహ్మద్ బాషా, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దర్శనం కోసం మహబూబ్‌నగర్ భక్తుల న్యాయపోరాటం

## వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ

**మహబూబ్ నగర్, మే 19, పెన్ పవర్:** కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది.కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది.టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు.2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు.జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

**హైదరాబాద్, మే 19, పెన్ పవర్:** సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు. కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది.వెస్టర్న్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రెన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు.చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు.వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

# హైదర్ నగర్ లో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్: పెన్ పవర్:** సోమవారం ఉదయం కూకట్ పల్లి హైదర్ నగర్ వద్ద హైడ్రా కూల్చేవేతలు జరిగాయి. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. సర్వేనెంబర్ 145/3 లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు ,బారికేడ్లు తొలగించారు. అధికారులు, పోలీసులు మీడియాను అనుమతించలేదు

# నైరుతి రుతుపవనాల ప్రభావం

**హైదరాబాద్:** దేశవ్యప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావం కనిపించింది. ఈశాన్య రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం వుందని ఐఎండి ప్రకటించింది. కేరళ, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు, మిళనాడు, పుదుచ్చేరి, ఏపీ, తెలంగాణకు వర్ష సూచన, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, యూపీలో ధూళి తుఫాన్లు వుంటాయిని ఐఎండి తెలిపింది. మరోవైపు, నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. అంచనా వేసిన సమయానికంటే ముందుగానే కేరళను తాకే అవకాశం వుంది. అండమాన్ నికోబార్ దీవుల్లో నైరుతి రుతుపవనాలు వస్తరించాయి. ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల తాకిడి వుండే ఆవకాశం వుంది.

# మెగా డీఎస్సీ వేళ ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం..

## పలు ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా!

**విజయవాడ, మే 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు గత గురువారం అర్ధరాత్రితో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. అత్యధికంగా దరఖాస్తులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వచ్చాయి. ఈ జిల్లాలో 39,997 మంది దరఖాస్తు చేశారు. ఇక అత్యల్పంగా కడప జిల్లా నుంచి వచ్చాయి. కేవలం 15,812 మంది మాత్రమే ఈ జిల్లాలో దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన రాత పరీక్షలు జూన్ 6 నుంచి జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు పరీక్షల తేదీలు వాయిదా పడ్డాయి. జూన్ 6 నుంచి 26 మధ్య వేర్వేరు తేదీల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ల నియామక పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. అయితే ఈ పరీక్షలు రాసే వారిలో కూడా కొందరు డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. అంతేకాకుండా అన్ని పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల ఎంపిక పరంగానూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా ఏపీపీఎస్సీ ఆయా పరీక్షలను వాయిదా వేసింది. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రాజా బాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీ పరీక్షలకు మే 30 నుంచి హాల్‌టికెట్లను జారీ చేయనుంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదలకానుంది.

నాన్ లోకల్ కోటా కింద భారీగా దరఖాస్తులు

ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. 16, 347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే.. ఈ పోస్టుల కోసం ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా పోటీ పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి వేలాది మంది అప్లై చేసుకున్నారు. నాన్ లోకల్ కోటా కింద వీరు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.టీచర్ జాబ్ సాధించేందుకు.. ఏపీ డీఎస్సీకి తెలంగాణ అభ్యర్థులు కూడా పోటీపడుతున్నారు. కూటమి ప్రభుత్వం 16 వేల 347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి 3.35 లక్షల మంది అప్లై చేసుకున్నారు. వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 7 వేల 159 మంది ఉన్నారు. ఇందులో తెలంగాణ అభ్యర్థులే దాదాపు 7 వేల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ మెగా డీఎస్సీకి సంబంధించి నాన్ లోకల్ కోటా కింద 20 శాతం పోస్టులను కేటాయించారు. వాటికి ఏపీతోపాటు.. ఏ రాష్ట్రం వారైనా పోటీపడవచ్చు. అయితే.. టెన్త్‌లో సెకెండ్ లాంగ్వేజ్ తెలుగు తప్పనిసరిగా ఉండాలి. నాన్ లోకల్ కోటా పోస్టుల కోసం.. ఏపీ సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, గద్వాల, నారాయణపేట నుంచి ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.సరిహద్దు జిల్లాలే కాకుండా.. రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా అప్లై చేసుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో డీఎస్సీలో కొన్ని మార్కుల తేడాతో జాబ్ రానివారు.. ఏపీ డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఈ డీఎస్సీ పరీక్షలను జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణను అందించడం ద్వారా.. వారి విజయావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిక్షణలో భాగంగా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్, మాక్ టెస్టులు, ఇతర అవసరమైన వనరులను ఉచితంగా అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# బీజేపీకి దగ్గర అయ్యేపనిలో జగన్



**గుంటూరు, మే 19 పెన్ పవర్:** వై నాట్ 175 అన్న భారీ ధీమాతో బరిలోకి దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. భారీ విజయాన్ని ఊహించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమి తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. ఓటమి నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో అధినేత వైఫల్యాలను, నిర్ణయాలను సైతం తప్పుపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పరాజయంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఒకరు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తప్పు చేసి ఉండకపోతే ఈరోజు అధికారంలో కొనసాగే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఇదే విషయం అధినేత జగన్మోహన్ రెడ్డికి సైతం చెబుతాం అంటున్నారు.వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. అటువంటి నేతల్లో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. ఆయన మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపితో కలిసి వెళ్లకుండా తప్పు చేసినట్లు చెప్పుకొచ్చారు. బిజెపితో ఎందుకు వెళ్ళకూడదు అని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు. బిజెపితో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లుగా పాము రాజకీయంగా సహకరించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాజ్యసభలో అన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. అటువంటి వారితో స్నేహం చేయవచ్చని కూడా చెప్పుకున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. చంద్రబాబుపై కేంద్ర పెద్దలకు నమ్మకం లేదని కూడా తేల్చేశారు.అయితే బిజెపి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మారడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో కీలక అరెస్టులు జరుగుతున్నాయి. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 3500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దీని నుంచి బయటపడేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జపం అందుకుందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ అవుతోంది. కేంద్రంలో టిడిపికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. దానికి చెక్ చెప్పాలంటే టిడిపికి ప్రత్యామ్నాయంగా తాము రెడీగా ఉన్నామన్న సంకేతాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి కోసం ఎదురు చూస్తూనే ఉంటుందని ఒక సంకేతం పంపించారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. అయితే ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల జరిగిన జాతీయ పరిణామాల దృష్ట్యా మోదీ వేవ్ పెరిగింది. పాకిస్తాన్తో భారత్ యుద్ధం నేపథ్యంలో.. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారు. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదు.

కాంగ్రెస్ పార్టీ సైతం బలం పెంచుకునే పరిస్థితిలో లేదు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన స్టాండ్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. మోడీ తప్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించే వారు లేరని ఆ పార్టీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ఇప్పటికిప్పుడు స్నేహం కుదరకపోయినా.. భవిష్యత్తులో మాత్రం తాము ఒకరు ఉన్నామని చెప్పేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కొత్త ఎత్తుగడ వేసింది అన్న అనుమానాలు ఉన్నాయి. మరి అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

# బెంగళూరు లాయర్లతో జగన్ వరుస మీటింగ్స్

**అనంతపురం, మే 19, పెన్ పవర్:** వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారా? వరుస అరెస్టులతో కలవరపాడుకు గురవుతున్నారా? బెంగళూరులో న్యాయ నిపుణులతో సమావేశం అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రధాన నేతలంతా అరెస్టులు అవుతున్నారు. సీనియర్ నేతలు సైడ్ అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక జగన్మోహన్ రెడ్డి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది.అయితే పార్టీకి ఈ పరిస్థితి వస్తుందని ముందే తెలుసు అని జగన్మోహన్ రెడ్డిచాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆయన ఊహించని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై ఫోకస్ పెడుతోంది కూటమి. ముఖ్యంగా అప్పటి అధికారులను సైతం వదలడం లేదు. అధికారులే సూత్రధారులు కావడంతో జగన్మోహన్ రెడ్డి కలవర పడుతున్నారు. రాజకీయ నేతల వద్ద ఏ సమాచారం ఉండదు. వారి నుంచి సేకరించినా ఏం జరగదు. కానీ అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న అధికారుల వాంగ్మూలం చాలా ఇబ్బందుల్లో పెడుతుంది. జగన్మోహన్ రెడ్డికి అది తెలియంది కాదు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలంతా కటకటాల పాలయ్యారు. తాజాగా ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి సైతం జైలుకు వెళ్లారు.అయితే జైలు పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎవరు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూడడం లేదు. ఒకరిద్దరు నాయకులు వస్తున్నా వారు తమకెందుకులే అన్నట్టు ఇన్వాల్వ్ కావడం లేదు. ముఖ్యంగా రాయలసీమలోని జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు, సొంత సామాజిక వర్గ నేతలు మాత్రమే ఆయన వెంట ఉన్నారు. అంతెందుకు తాజా మాజీ మంత్రులు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖం చూడడం లేదు. ప్రస్తుతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుదాం. అలాగని యాక్టివ్ గా ఉండొద్దు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్ణయం తీసుకుందాం. అన్న నిర్ణయానికి వచ్చారు చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే పార్టీలో ఈ పరిస్థితి చూస్తున్న జగన్మోహన్ రెడ్డి కలవరపాటుకు గురవుతున్నారు. ఇబ్బంది ఉంటుందని గుర్తించామని.. కానీ అంచనాలకు మించి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి.ప్రస్తుతం బెంగళూరులోనేఎక్కువగా గడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పాటు న్యాయవాదులతో భేటీ అవుతున్నారు. కేసులకు గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బయటకు ఎలా తెచ్చేది అన్న వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు మద్యం కుంభకోణం లో నిందితులంతా జైల్లోనే ఉన్నారు. అందులో ఏ ఒక్కరు అప్రూవర్ గా మారిన ఇబ్బందులు వస్తాయని తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా న్యాయ నిపుణులతో వరుసగా భేటీలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

**తిరుపతి, మే 19, పెన్ పవర్:** కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా

వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో

భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా

రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళు ్లన్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహాదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# కమ్మ నేతలు కామ్...

**విజయవాడ, మే 19, పెన్ పవర్:** వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టపడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

# మద్యం స్కామ్ అరెస్ట్ లు ఎవరు...

**నెల్లూరు, మే 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో...



దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

# దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్

**విజయవాడ మే 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొలిసారి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రకృతికి ఎలాంటి హాని చేయకూడదని భావించిన చంద్రబాబు సర్కార్.. చెట్లను తొలగించి.. వాటిని మళ్లీ ఇతర ప్రాంతాల్లో నాటుతోంది. దీనివల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని భావిస్తోంది. అమరావతిని హరిత నగరంగా మార్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిని చేపడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది.సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు.ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

# అమెరికాకు మాజీ మంత్రి...

**హైదరాబాద్, మే 19 పెన్ పవర్:** గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నాని.. గత నెలలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అయితే, ఆయన మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. గత నెలలో ముంబైలో ఆయనకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వైద్యుల సలహా మేరకు అమెరికాలో చికిత్స పొందనున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన అమెరికాకు బయలుదేరనున్నారు.గుండె సంబంధితన సమస్యతో బాధపడుతోన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేత కొడాలి నాని త్వరలో అమెరికా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. గత నెల మొదటివారంలో కొడాలి నాని గుండెకు ముంబయిలో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు తెలిపారు.సర్జరీ అనంతరం కొడాలి నాని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి.. ముంబయిలోనే నెల రోజుల పాటు ఉన్నారు. నుంచి ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ముఖ్యమైన వాళ్లను మాత్రమే కలుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అమెరికా వెళ్లడానికి సిద్ధమయ్యారు.మార్చిలో అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. కొడాలికి ముందు గ్యాస్టిక్ సమస్య అని చెప్పగా.. ఆ తర్వాత గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్టు నిర్ధారించారు. వైద్య పరీక్షల్లో ఆయన గుండెలో మూడు రక్తనాళాలు మూసుకుపోయినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే బైపాస్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో ఏప్రిల్ 2న ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తరలించారు.ఏప్రిల్ 4న ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో డాక్టర్ రమాకాంత్ పాండే ఆధ్వర్యంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ జరిగింది. ఆపరేషన్ తర్వాత మూడు రోజుల పాటు ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. కోలుకున్న తర్వాత ఆయన హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ నేతలు తెలిపారు.వైద్యుల సూచన మేరకు ఎవరినీ కలవడం లేదు. మెరుగైన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గతంలోనే ఈ ఆలోచన చేసినప్పటికీ, ఆపరేషన్ తర్వాత కొంతకాలం ఆగి వెళ్లాలని వైద్యులు సూచించారు. అందుకే ఇప్పుడు అమెరికా వెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ నేతలు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడుతూ, 'నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఎలాంటి ఆందోళన అవసరం లేదు" అని స్పష్టం చేశారు అయితే, అమెరికాకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందనే అనుమానం ఆయన అభిమానులు వ్యక్తం చేస్తుననారు.

# మిర్చి మాటున గంజాయి...

**ఒంగోలు, మే 19, పెన్ పవర్:** ప్రకాశం జిల్లాలో మిర్చి పంటల మాటున గంజాయి సాగు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పుల్లలచెరువు మండలం అయ్యవారిపల్లెలో ఓ వ్యక్తి తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఈ విషయం తెలిసి పోలీసులు దాడులు చేయగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే అదే గ్రామంలో మరో వ్యక్తి వద్ద కూడా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు త్రిపురాంతకం మండలం మేడిపిలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని అరెస్ట్ చేసి 1.5 కిలోలకు పైగా గంజాయి, 2 వాహనాలు, ఫోన్లు పట్టుకున్నారుఅది ఒక మిర్చి తోట. పైకి చూడగానే అలాగే కనిపిస్తుంది. కానీ ఆ మిర్చి తోట లోపలికి వెళ్తేనే అసలు సంగతి తెలుస్తుంది. ఎందుకంటే ఆ మిర్చి తోటను పండించే వ్యక్తి రైతు ముసుగులో ఉన్న ఓ గంజాయి వ్యాపారి. మిర్చి పంటను పండించే నెపంతో.. ఎవరికీ తెలియకుండా చెట్ల మధ్యలో గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. అయితే ఈ విషయం కాస్తా ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ మిర్చి తోటలో గాలింపు చేపట్టి గంజాయి మొక్కలను గుర్తించారు. గంజాయి సాగు విషయం బయటికి రావడంతో దాన్ని పండిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారుప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పోలుబోయిన చిన్న సుబ్బారావు అనే రైతు మిరప తోట పెంచుతున్నాడు. అయితే అందులో ఎవరికీ తెలియకుండా 5 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అయితే ఈ గంజాయి సాగు బయటికి రావడానికి మరో సంఘటన జరిగింది. అదే అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఈపూరి గురవయ్య అనే వ్యక్తి వద్ద 150 గ్రాముల గంజాయి ఉండగా.. స్వయంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారణ జరిపిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా.. అసలు విషయం చెప్పేశాడు. పోలుబోయిన చిన్న సుబ్బారావు తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.మరో సంఘటనలో త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. మలై పోగు సాగర్ బాబు వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని.. మాట చిన్న చంద్రయ్య వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని.. యద్దనపూడి హైజాక్ వద్ద నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం గంజాయి 1.50 కిలోలకు పైగానే ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మరోవైపు.. ఈ గంజాయి దాడుల్లో నిందితులకు చెందిన 2 ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ గంజాయి నిందితులను పట్టుకునేందుకు చేసిన దాడుల్లో పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు. తాజాగా మిర్చి పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితులు దొరకడంతో.. ఎక్సైజ్ శాఖ నిఘా పెంచి.. అన్ని పంటల్లో తనిఖీలు చేయనుంది.

## మట్టిపై మరో స్పెయిన్ యోధుడు.. రోమ్ మాస్టర్స్ టైటిల్ గెలుచుకున్న అల్కరాజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్లే కోర్ట్ అంటే రఫెల్ నాదల్. స్పెయిన్ కు చెందిన నాదల్ రెండు దశాబ్దాలుగా తన ఆధిపత్యాన్ని చూపించాడు. ఏకంగా 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్ గెలిచాడు. నాదల్ టెన్నిస్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతని స్థానంలో మరో స్పెయిన్ వీరుడు మట్టి కోర్ట్ లో తన తడాఖా చూపిస్తున్నాడు. నాదల్ తర్వాత తనదే క్లే అన్నట్టు చెలరేగిపోతున్నారు. అతనెవరో కాదు ప్రపంచ రెండో ర్యాంకర్ కార్లోస్ అల్కరాజ్. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న ఈ స్పెయిన్ వీరుడు ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ కు ముందు జరిగిన రోమ్ మాస్టర్స్ 1000 టైటిల్ గెలుచుకున్నాడు.

ఆదివారం (మే 18) సిన్నర్ తో జరిగిన రోమ్ మాస్టర్స్ ఫైనల్లో సిన్నర్ ను అల్కరాజ్ వరుస సెట్లలో ఓడించాడు. ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో అల్కరాజ్ 7-6 (7/5), 6-1 తేడాతో ప్రపంచ నంబర్ వన్ సిన్నర్‌పై గెలిచాడు. మరోవైపు 1976లో అడ్రియానో ??పనట్టా తర్వాత ఇటాలియన్ టోర్నమెంట్ గెలుచుకొని చరిత్ర సృష్టిద్దామనుకున్న సిన్నర్ కు ఫైనల్లో నిరాశే ఎదురైంది. అంతేకాదు సిన్నర్ వరుసగా 26 విజయాలకు అల్కరాజ్ బ్రేక్ వేశాడు. ఈ విజయంతో అల్కరాజ్ ఏటీపీ ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి చేరుకున్నాడు.

**తొలి సెట్ లోనే పోటీ:**

టాప్ సీడ్స్ మధ్య మ్యాచ్ జరగడంతో ఈ మ్యాచ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనుకున్నట్టుగానే ఇద్దరూ తొలి సెట్ లో నువ్వా నేనీ అన్నట్టుగా ఆడారు. 12 గేమ్ లో సిన్నర్ కు రెండు సెట్ పాయింట్స్ అవకాశం వచ్చినా అల్కరాజ్ అద్భుతంగా ఆడి గేమ్ నిలబెట్టుకొని టై బ్రేకర్ కు తీసుకెళ్లాడు. టై బ్రేక్ లో కూడా 5-5 తో సమంగా నిలిచారు. అయితే కీలక దశలో అల్కరాజ్ సిన్నర్ పై ఆధిపత్యం చూపించి తొలి సెట్ ను కైవసం చేసుకున్నాడు. రెండో సెట్ లో అల్కరాజ్ ధాటికి సిన్నర్ పూర్తిగా చేతులెత్తేశాడు. 6-1 తేడాతో సిన్నర్ ను చిత్తుగా ఓడించి రెండో సెట్ తో పాటు మ్యాచ్ గెలిచాడు.

## నా పేరెంట్స్ ఉండే ప్రదేశానికి దగ్గర్లోనే బాంబు దాడులు జరిగాయి: కేకేఆర్ ఆల్ రౌండర్ ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 నుంచి ఇంగ్లాండ్ స్పిన్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ వైదొలిగాడు. కోల్ కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న మొయిన్ అలీ కారణం చెప్పకుండానే ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నాడు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత ఐపీఎల్ 8 రోజుల పాటు వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో తాను ఐపీఎల్ లోని మిగిలిన మ్యాచ్ లకు ఇండియాకి తిరిగి రావడం లేదని షాక్ ఇచ్చాడు. మొయిన్ అలీ ఇంగ్లాండ్ జట్టులో లేకపోయినా.. ప్రస్తుతం ప్రపంచ లీగ్ ల్లో ఈ ఆల్ రౌండర్ ఆడకపోయినా ఐపీఎల్ నుంచి ఎందుకు వైదొలిగాడో తెలియలేదు.

కేకేఆర్ యాజమాన్యం కూడా మొయిన్ అలీ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా మొయిన్ అసలు విషయం బయట పెట్టాడు. తాను ఐపీఎల్ 2025 నుంచి ఎందుకు తప్పుకున్నాడో వివరణ ఇచ్చాడు. ఇండియా, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కారణంగా టోర్నమెంట్ నుండి ముందుగానే నిష్క్రమించవలసి వచ్చిందని.. ఆపరేషన్ సిందూర్ జరిగినప్పుడు తన తల్లిదండ్రులు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ఉన్నారని వెల్లడించాడు.

మొయిన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. " ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. దాడులు జరిగేటప్పుడు నా పేరెంట్స్ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్నారు.నా పేరెంట్స్ ఉండే ప్రదేశానికి దగ్గర్లోనే బాంబు దాడులు జరిగాయి. కొద్ది రోజుల్లోనే పరిస్థితులు తీవ్రంగా మారాయి. యుద్ధంలో చిక్కుకున్నామని వాళ్లకి అర్థమైంది. అదృష్టవశాత్తు వాళ్లున్న ప్రాంతంలో బాంబు దాడులు జరగలేదు. వెంటనే విమానం ఎక్కి పీఓకే నుంచి వాళ్లు సేఫ్‌గా రావడంతో నేను ఊపిరి పీల్చుకున్నా" అని బియర్డ్ బిఫోర్ వికెట్ పాడ్‌కాస్ట్‌లో మొయిన్ తెలిపాడు.

## ప్లే ఆఫ్స్‌కు సౌతాఫ్రికా పేసర్ ఔట్.. జింబాబ్వే ఫాస్ట్ బౌలర్‌తో RCB ఒప్పందం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక రీప్లేక్ మెంట్ ప్రకటించింది. సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి స్థానంలో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజారబానీని జట్టులోకి తీసుకుంది. సోమవారం (మే 19) %=జదీ% యాజమాన్యం లుంగీ ఎంగిడి స్థానంలో ముజారబానీతో ఒప్పందం చేసుకోనున్నట్టు అధికారికంగా ప్రకటించింది. రూ.75 లక్షలకు ముజారబానీ ఆర్సీబీ జట్టులో చేరనున్నాడు. ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్ కు ఎంగిడి అందుబాటులో ఉండడం లేదు. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఉండడంతో ఎంగిడి లీగ్ మ్యాచ్ ల వరకు అందుబాటులో ఉండనున్నాడు. ముజారబానీ ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం పేసర్ ఇటీవలే బంగ్లాదేశ్ తో జరిగిన తొలి టెస్ట్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఇప్పటివరకు జింబాబ్వే తరపున 70 టీ20లు మ్యాచ్ లు ఆడి 78 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ టీ20 లీగ్ ల్లో ఎన్నో మ్యాచ్ లు ఆడిన ఈ జింబాబ్వే పేసర్ కు ఇదే తొలి ఐపీఎల్ సీజన్ కావడం విశేషం. 6.8 అడుగుల ఎత్తు ఉన్న ముజారబానీ స్లో బంతులతో పాటు యార్కర్లు వేయడంలో దిట్ట. ఇటీవలే బీసీసీఐ తాత్కాలిక రీప్లేస్ మెంట్ లు చేసుకోమనడంతో ఆర్సీబీ చేసుకున్న తొలి రీప్లేస్ మెంట్ ఇదే. ఎంగిడితో పాటు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ జాకబ్ బెతేల్ స్వదేశానికి వెళ్లనున్నాడు. వెస్టిండీస్ తో వన్డే సిరీస్ ఉండడంతో ఈ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ ప్లే ఆఫ్స్ వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నారు. బెతేల్ కు త్వరలో రీప్లేక్ మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. వీరిద్దరూ మినహాయిస్తే మిగిలిన అందరూ ఆర్సీబీకి అందుబాటు లో ఉంటారు.ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఆదివారం (మే 18) ఢిల్లీ క్యాపిటల్స్ పై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. దీంతో వరుసగా రెండో సారి ఐపీఎల్ లో ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన ఏకైక జట్టుగా నిలిచింది. ప్రస్తుతం పటిదార్ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 మ్యాచ్ ల్లో 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆర్సీబీ మరో రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన పటిదార్ సేన మిగిలిన రెండు మ్యాచ్ ల్లో గెలిస్తే టాప్ 2 లో నిలుస్తుంది. అప్పుడు ఫైనల్ చేరడానికి రెండు అవకాశాలు ఉంటాయి. మే 23 న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో.. మే 27 న లక్నో సూపర్ జయింట్స్‌తో తలపడనుంది.


# త్రిష కి చెక్ పెట్టేందుకు రెడీనా..?



హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది

కోలీవుడ్ లో ఇద్దరి హీరోయిన్స్ మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. అది ఎవరన్నది కనిపెట్టడం పెద్ద కష్టమేమి కాదు ఒకరు లేడీ సూపర్ స్టార్ ఇమేజ్ తో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొడుతుంటే మరొకరు కమర్షియల్ సినిమాలు చేస్తూ అడపాదడపా సోలో సినిమాలు చేస్తూ ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. ఇద్దరి కెరీర్ రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్నా ఇప్పటికీ ఇద్దరికీ అక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. ఐతే ఇప్పుడు ఆ ఇద్దరు తెలుగు సినిమాల మీద స్పెషల్ ఫోకస్ పెట్టారు.ఇంతకీ ఎవరా ఇద్దరు ఏంటా కథ అంటే ఈ మ్యాటర్ పూర్తిగా తెలుసుకోవాల్సిందే. తమిళ్ లో స్టార్ హీరోయిన్స్ గా కొనసాగుతున్న నయనతార, త్రిషల మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. మొన్నటిదాకా ప్రతి స్టార్ సినిమాలో నయనతార కామన్ హీరోయిన్ అయ్యేది ఐతే ఇప్పుడు ఆ ఛాన్స్ త్రిష తీసుకుం టుంది. %ూ.ూ% 1, 2 సినిమాలు చేశాక త్రిషకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. కోలీవుడ్ లో త్రిష సినిమా సినిమాకు తన ఫాం ని మెరుగుపరచుకుంటుంది.నయనతార కూడా అక్కడ తన పంథాలో సినిమాలు చేస్తూ వెళ్తుంది. ఐతే త్రిష ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో విశ్వంభర సినిమా చేస్తుంది. మెగాస్టార్ చిరంజీవితో సినిమా కాబట్టి అందరి ఫోకస్ ఆ సినిమా మీద ఉంది. ఇదే కాదు త్రిష నెక్స్ట్ రెండు తెలుగు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని టాక్. ఐతే ఈ టైం లో త్రిష తెలుగు సినిమాలకు చెక్ పెట్టేలా చూస్తుంది నయనతార. ఇన్నాళ్లు తమిళ్ లో బిజీగా ఉండి టాలీవుడ్ ఆఫర్లు కాదన్న నయనతార ఇప్పుడు మళ్లీ తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది.

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబో సినిమాలో నయనతార నటిస్తుంది. ఆమె సినిమాలో నటిస్తుందన్న ఆన్ బోర్డ్ వీడియో చేసి సర్ ప్రైజ్ చేసింది. ఐతే త్రిష ఇప్పుడు తన ఫోకస్ టాలీవుడ్ మీద పెట్టగా ఇక్కడ ఆమె ఛాన్స్ లను కాజేయాలని చూస్తుంది నయనతార. ఇద్దరు చిరంజీవి సినిమాతోనే తెలుగు రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. త్రిష తప్పకుండా ఇంకా ఛాన్స్ లు రాబట్టుకునేలా ఉంది. నయనతార కూడా మెగా 157 చేస్తే తప్పకుండా మరిన్ని అవకాశాలు దక్కించుకునేలా ఉంది.





కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వ క నివాళి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com